

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**కలెక్టర్ హనుమంతరావు**

**తుర్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**


నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు

2వ పేజీలో..

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 05, ఏప్రిల్ 2025 16 పేజీలు



# సన్నబియ్యం పథకాన్ని పకడ్బందీగా.. అమలు చేయాలి

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఎలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి సన్న బియ్యం పంపిణీ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి పాల్గొన్నారుపాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం పేద ప్రజల కోసం

2 లో..





# నిధుల.. గోల్‌మాల్

## నిద్రమత్తులో జోగుతున్న అధికారులు

**డిసిసిబి చైర్మన్ ఆదేశాలు భేఖాతర్**

**నీళ్లలా నిధుల దారి మళ్లింపు**

**సహకార సంఘాల్లో స్వహాల పర్వం**

**భువనగిరి, ప్రభాతవార్త**

సహకార సంఘాల్లో అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొంచినట్లు కనిపిస్తుంది. ఫలితంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కొన్ని సహకార సంఘాల్లో నిధుల గోల్‌మాల్ భారీ ఎత్తున జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి రాజకీయాలను పక్కకు పెట్టి సహకార సంఘాలను ప్రభుత్వం ఆర్థిక పరిపుష్టి కల్పించాలన్న మహోన్నత లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ధాన్యం కొనుగోలు నిర్వాహణలో భాగంగా రూ.లక్షల నిధులను



2 లో..





2వ పేజీలో..

# ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేసిన సర్కార్

**నేరేడుచర్ల ఏప్రిల్4, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కొత్త సమస్యల సృష్టిస్తూ ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిందని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి విమర్శించారు, ఆయన శుక్రవారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించి, ప్రతిష్టించిన సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలం పంట కోతలు ముమ్మరంగా సాగుతూ 50 శాతానికి పైగా పూర్తయినప్పటికీ ప్రభుత్వం ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించలేదని అన్నారు, గత వానాకాలం పంటలో ఎన్నికల్లో ఇచ్చిన

**రైతుల బోనస్ వాగ్దానం బోగస్**

**వరి కోతలు పూర్తవుతున్న ప్రారంభించని కొనుగోలు కేంద్రాలు**

**సంపాదనలో పోటీపడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులు**

**మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి**

## సన్న బియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా కలెక్టర్ లు వారి వారి జిల్లాలలోని అన్ని మండలాల్లో వైభవంగా ప్రారంభోత్సవాలు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి పత్రికలు, ఛానల్లలో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సూచించారు. సన్న బియ్యం తరలింపు రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మంచి నీటి, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం 40 రూపాయలకు కిలో బియ్యం కొనుగోలు చేసి ఒక్కొక్క వ్యక్తికి 6 కిలోల చొప్పున అందించడం జరుగుతున్నదని, సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఉన్నందున బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన గ్రామసభలలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి త్వరిత గతిన విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రేషన్ కార్డులు జారీ చేయాల్సి ఉన్నదని అందువల్ల విచారణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి అనర్హులను గుర్తించి కార్డులను మంజూరు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని జిల్లాలలో కలెక్టర్లు సన్న బియ్యం పథకాన్ని చాలా చక్కగా అమలు చేస్తున్నారని అభినందించారు. ప్రణాళిక బద్దంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండలంలో చౌక ధరల దుకాణం వద్ద లబ్దిదారులు బారులు తీరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బియ్యం రవాణాలో లోపాలు లేకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే ప్రభుత్వానికి తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 610 చౌక ధరల దుకాణాలు ఉన్నాయని ఇప్పటి వరకు 3800 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సుమారు 65 శాతం చౌక దుకాణాలకు తరలించామని ,ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన 2200 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రతిఒక్కరికి పంపిణీ చేస్తామన్నారు. . ఇప్పటికే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించామని ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్ణీత సమయంలో రవాణా చేసేలా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు, చౌక ధరల దుకాణ యజమానులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. అన్ని నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు అన్ని మండలాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేశారని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని మండలాల్లో, మున్సిపాలిటీల్లో నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి లబ్దిదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో , అదనపు కలెక్టర్ పి రాంబాబు పౌరసరఫరాల శాఖ అధికారి రాజేశ్వరరావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నిధుల గోల్‌మాల్..

(మొదటి పేజీ తరువాయి..)

సొసైటీలకు కేటాయించిందని, రైతుల ప్రయోజనాల నిమిత్తం పాలకవర్గాల సభ్యుల తీర్మానాల ఆమోదం మేరకు పారదర్శకంగా నిధులు ఖర్చు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినా కొన్ని సహకార సంఘాల నిర్వాహకులు డిసిసిబి చైర్మన్ ఆదేశాలను భేఖాతర్ చేస్తూ సహకార సంఘాల్లోని చట్టాల్లోని లొసుగులను అడ్డు పెట్టుకుని నిబంధనలకు విరుద్దంగా అడ్డగోలిగా నిధులను దుర్వినియోగపర్చుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం 2017-18 నుంచి ధాన్యం కొనుగోలు నిర్వాహణ బాధ్యతలను సహకార సంఘాలకు అప్పగించింది. సంఘాలకు ఆర్థిక పురిపుష్టి కల్పించాలన్న లక్ష్యంతో ప్రతి సీజన్‌లో క్వింటాలు ధాన్యంను తూకం వేసి మిల్లులకు ఎగుమతి చేసినందుకు గాను ప్రభుత్వం నుంచి కమీషన్ రూపకంగా క్వింటాలుకు సుమారు రూ.32 చొప్పున సంఘాలకు విడుదల చేస్తుంది. 2017-18 నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 32,71,271 మెట్రిక్ టన్నుల ధాన్యంను రైతుల నుంచి ఖరీదు చేసినట్లు అధికారుల ఘణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు గాను సుమారు రూ.వంద కోట్ల పైచిలుకు నిధులను కమీషన్ రూపకంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు విధుల చేసింది.

కమిషన్ ఇలా విడుదలైంది..

2017-18 ఖరీఫ్ సీజన్‌లో రూ. 1,42,79,504, రబీ సీజన్‌లో రూ. 2,77,36.290లు.

2018-19 ఖరీఫ్ సీజన్‌లో రూ. 2,10,77,147లు, రబీ సీజన్‌లో 2,78,75,765లు,

2019-20 ఖరీఫ్ సీజన్‌లో రూ. 2,59,41,500, రబీ సీజన్‌లో రూ. 5,76,77,654లు,

2020-21 ఖరీఫ్ సీజన్‌లో రూ. 3,33,44,426లు, రబీ సీజన్‌లో రూ. 8,42,10,862లు,

2021-22 ఖరీఫ్ సీజన్‌లో రూ. 5,84,35,587లు, రబీ సీజన్‌లో



రూ. 4,28,63,982లు,

2022-23 ఖరీఫ్ సీజన్‌లో రూ. 5,97,80,443, రబీ సీజన్‌లో రూ. 8,94,94,198లు,

2023-24 ఖరీఫ్ సీజన్‌లో రూ. 5,90,97,010లు, రబీ సీజన్‌లో రూ. 7,71,09,809లు,

పైన తెలిపిన నిధులు సహకార సంఘాలకు కనక వర్షం కురిపించాయి.

ఇక్కడనే అసలు సమస్య..

కమిషన్ రూపకంగా రూ.లక్షలు సంఘాల ఖాతాల్లో జమ అవుతుండటంతో కొన్ని సహకార సంఘాలు నిర్వాహకులు నిధుల కరగదీతపై కన్నేశారు. పెట్రోల్ బంకుల ఏర్పాటు, నిర్వాహణల పేరుతో చారాణా పనికి బారాణా లెక్కలు సృష్టించి రూ.లక్షల నిధులను స్వహా చేస్తున్నార్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అడ్డగోలు ఖర్చులపై కొరడా ఝులిపించాల్సిన ఆడిట్ అధికారులు సైతం నిష్పక్షపాతంగా ఆడిట్ చేయకుండా మమా అనిపిస్తూ జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు నివేధికలను చేరవేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహకార సంఘాలు ఉండగా కొన్ని సహకార కేంద్రాలు, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో పాటు గోదాముల నిర్మాణాలు, సంఘ భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. రూ.లక్షల నిధులు హరించి పోతున్నా కొన్ని సొసైటీల్లో పర్యవేక్షణల్లో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు నేటికీ వినియోగంలోకి రాక నిరుపయోగంగా ఉంటున్నా అటువైపు కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యాడు. పెట్రోల్ బంకులు ఏర్పాటుతో దండిగా ఆదాయం సొసైటీలకు రాకపోతున్నా పెట్రోల్ బంకుల ఏర్పాటు నిమిత్తం లీజుకు తీసుకున్న భూముల యజమానులకు మాత్రం ప్రతి నెల దర్జాగా నెలవారీగా రుసుములు చెల్లిస్తున్నారు. కంజుమార్ పెట్రోల్ బంకు నుంచి కమర్షియల్ పెట్రోల్ బంకుగా మార్చేందుకు రూ.లక్షలు ఇటీవల అదనంగా వెచ్చించినా సదరు పెట్రోల్ బంకులు వినియోగంలోకి రావడం లేదు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని దత్తప్పగూడెంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం సందర్బంగా కొంత కాలంగా సజావుగా సాగినా ప్రస్తుతం సొసైటీ నుంచి సుమారుగా రూ.13 లక్షల విలువచేసిన పెట్రోల్, డిజిల్ నెలలు గడిచిపోతున్నా బంకులో నుంచి చుక్క పెట్రోలు, డిజిల్ వినియోగదారులకు చేరకుండానే నిరుప యోగంగా మారింది. అడ్డగూడూరు సొసైటీ పరిధిలో చిర్రగూడూరు గ్రామ శివారులో ఏర్పా టు చేసిన పెట్రోల్ బంకు సైతం వినియోగంలోకి రాకుండా నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సహకార సంఘాలను మరింత ఆర్థిక పరిపుష్టి కల్పించి పారదర్శకంగా సేవలు అందించాలని డిసిసిబి చైర్మన్ మార్గదర్శకాలను తుంగలో తొక్కుతున్న అక్రమార్కులపై విచారణ జరిపి ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో చూడాల్సి ఉంది.

## ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి..)

హామీ మేరకు రైతుకు ఇచ్చిన 500 బోనస్ అమలు చేయకుండా బోగస్ పథకంగా మార్చారని విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు పంటలు పండగ ఏ పంటలో ప్రభుత్వం ఎంత ధాన్యం కొనుగోలు చేసింది రైతులకు చెల్లించిన చెల్లింపుల వివరాలు వెల్లడించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సవాల్ విసిరారు, రైతుబంధు, రుణమాఫీ, బోనస్ లపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు సరైన సమాధానాలు చెప్పడం లేదని అన్నారు,మంత్రులు గాలిలో తిరుగుతూ గాలి మాటలు చెబుతూ కాలం వెలుబుచ్చుతున్నారని ఎద్దేవా చేశారు, ప్రభుత్వం చేపట్టిన ప్రతి పని సక్రమంగా అమలు చేయక కోర్టుల జోక్యం చేసుకునే పరిస్థితి నెలకొనిఅభాస పాలవుతుందన్నారు, సెంట్రల్ యూనివర్సిటీ వివాదంతో దేశంలో రాష్ట్రానికి చెడ్డ పేరు వచ్చిందని విచారం వ్యక్తం చేశారు, గత 10 సంవత్సరాలా లో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పచ్చదనాన్ని 7.50 శాతం పెంపొందించి వన సంపదను సృష్టించగా ప్రస్తుత ప్రభుత్వం ఒకేరోజు 100 ఎకరాలలో చెట్లను నరికివేసి పర్యావరణాన్ని దెబ్బతీసి చరిత్ర సృష్టించిందని విమర్శించారు, ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కి ఉపయోగపడే విధంగా కాకుండా బంధుమిత్రులకు ఉపయోగపడే విధంగా పనులు చేపడుతుందన్నారు, ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నాయకులను విద్యార్థులను గృహ నిర్బంధించడం అరెస్టు చేయడం అమానుషమన్నారు, పాలనలో విఫలమైతే ప్రజలు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు, మంత్రులు కాళేశ్వరం ప్రాజెక్ట్ అబద్ధమని ప్రచారం చేస్తున్నారని తాము ప్రాజెక్టుపై నిలబడి ప్రసంగించామని ఆ ప్రసంగాలను ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం కేసులు నమోదు చేసిందని అలాంటప్పుడు కాళేశ్వరం అబద్ధం ఎలా అవుతుందని ప్రశ్నించారు, ప్రభుత్వం అబద్ధాలతో మోసాలతో పోలీసు జులుంతో పాలన కొనసాగిస్తుందన్నారు, సంపాదనలో ముఖ్యమంత్రి మంత్రులు పోటీపడుతున్నారని ఆరోపించారు, ఎన్నికలు వచ్చినా ప్రజలు బి ఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అందుకే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం లేదని పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేసిన మోసం పై ప్రజలే తిరుగుబాటు చేస్తారని అన్నారురు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి,మాజీ జెడ్పిటిసి లు అన్నపురెడ్డి నారాయణరెడ్డి,కొప్పుల సైదిరెడ్డి , జీడి బిక్షం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీలు చెన్నబోయిన సైదులు, నెమ్మది బిక్షం, గారు ,మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు యల్లబోయిన లింగయ్య యాదవ్, చిత్తలూరి పెద్ద సైదులు, శ్రీహరి , మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, బి ఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు , అనంతు శ్రీనివాస్ గౌడ్ , వస్కుల సుదర్శన్ ,రాపోల్ నవీన్ ,చిట్యాల శ్రీనివాస్, శ్రీరామ్ మూర్తి ,నందిపాటి గురవయ్య , గంట చిన్న మల్లారెడ్డి , కరణం నరసయ్య, భాస్కర్ ,లంకెపల్లి నాగార్జున , లకుమల్ల రవీందర్, కటికోల లక్ష్మీనారాయణ గౌడ్ ,కరణం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి..)



దయ్యంబండ తండాలో నిన్న కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగళ్ల వానకు నష్టపోయిన వరి చేనులు, మామిడి తోటలు, కూరగాయల తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంటలు అకాల వర్షాల వల్ల ఎన్ని ఎకరాలు నష్టపోయారని దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంటలను తోటలను పరిశీలిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నష్టపోయిన ప్రతి రైతు యొక్క వివరాలు నమోదు చేసుకుని ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దేశ నాయక్, అగ్రికల్చర్ అధికారి సుభాషిని, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మండల వ్యవసాయ అధికారి ఉమాశ్రీ ,అధికారులు పాల్గొన్నారు

## వ్యవసాయ కళాశాల ఎక్కడికి తరలిపోలేదు

### : మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి

హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 4: త్రిపురారం మండలం కంప సాగర్ లోని వ్యవసాయ కళాశాల ఎక్కడికి తరలిపోలేదని దీనిపై కపట ప్రేమ చూపిస్తూ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శించడం సరికాదని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే జైవీర్ పై సీఎం రేవంత్ రెడ్డి క్రమశిక్షణగా ఉండలేరా అనే అంశాన్ని ప్రస్తావిస్తూ మాజీ ఎమ్మెల్యే విమర్శించడం వాస్తవ పరిస్థితి లోపించడమేనని ఆరోజు నియోజకవర్గంలోని కార్యకర్తకు ప్రాణాపాయ స్థితిలో ఉండడంతో ఆ విషయాన్ని ఎమ్మెల్యే జైవీర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆ వ్యక్తికి సహాయం చేయడం కోసం మాత్రమే సమీక్ష నుంచి ఎమ్మెల్యే జై వీర్ లేచారని అటు తర్వాత సీఎంకు ఇదే విషయాన్ని వివరించారని ఇవి ఏవి తెలియని మాజీ ఎమ్మెల్యే అనవసరంగా మాట్లాడడం సరికాదన్నారు. ఆనాడు ప్రియతమ నాయకులు జానారెడ్డి వ్యవసాయ కళాశాల తేవడానికి అనేకమంది కబ్జాలో ఉన్న పొలాన్ని సేకరించి అక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కమిషన్ల కోసమే పనులు చేస్తున్నారని విమర్శించడం ఎంతవరకు భావ్యమని అలానే అయితే కాళేశ్వరం కట్టిన కేసీఆర్ కూడా కమిషన్ల కోసమే కట్టాడా అని చెప్పాలన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తీసుకొని మాట్లాడాలని వ్యవసాయ కళాశాల హుజూర్ నగర్ తరలిపోలేదని అక్కడ మరో కొత్త కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ కంసాని చంద్రశేఖర్, డీసీసి కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, త్రిపురారం మండలాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, నాయకులు అనుమల శ్రీనివాసరెడ్డి, బిట్టు రవికుమార్, నకిరేకంటి సైదులు, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, పృథ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### : డిఆర్ డిఏ పిడి శేఖర్ రెడ్డి, డి సి ఓ పాత్య



హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 4: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వి నియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరను పొందాలని డిఆర్ డిఏ పిడి శేఖర్ రెడ్డి, డి సి ఓ పాత్య నాయక్ లు అన్నారు. శుక్రవారం అనుమల మండలం పులిమామిడి, శ్రీనాథపురం, రామ డుగు, ఇబ్రహీంపేట, మారేపల్లి గ్రామాల్లో ఐకెపి పిఎసిఎస్ ఆధ్వర్యం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు 17!! తేమ కలిగిన ధాన్యాన్ని శుభ్రపరచుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే 2,320 రూపాయల మద్దతు ధర పొందవచ్చు అని సూచించారు. రైతుల ఖాతాలో డబ్బులు కూడా వెంటనే జమవుతాయని రైతులు అందుకుగాను ట్యాబ్ ఆపరేటర్ కు కావలసిన పత్రాలను అందజేయాలన్నారు. ధాన్యం కొనుగోలను సీరియల్ ప్రకారం కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో యడవెల్లి నరేందర్ రెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, గౌని రాజ రమేష్ యాదవ్, నల్లబోతు వెంకటయ్య, డీపీఎం అరుణ్ కుమార్, మార్కెటింగ్ పిడి జ్యోతి, ఎపిఎం కళావతి, ఏవో సరిత, సీఈఓ రావుల సత్యం, పిఎసిఎస్ డైరెక్టర్లు నాగయ్య, వెంకటయ్య, ధనలక్ష్మి, వెంకటరెడ్డి, మజారుద్దీన్, శ్రీనివాస్, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ లో ఘనంగా ప్రథమ వార్షికోత్సవం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్4: నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో శుక్రవారంనాడు మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల మొదటి వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నకులరావు, ప్రిన్సిపల్ ఏ శివకుమార్ జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు, విద్యార్థులు పాటలు,నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు .అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే విలువలతో కూడిన విద్య ముఖ్యమని, విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవాలన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. తమ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి విద్యార్థులకు ఐఐటి, నీట్ బేసిక్ క్లాసులు నిర్వహిస్తున్నామని, లీడ్ ప్రోగ్రాం తో విద్యార్థుల్లో స్కిల్ డెవలప్ మెంట్ పెంపొందించడానికి క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు, పాఠశాల కరస్పాండెంట్ నకుల్ రావు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు .అనంతరం సంస్కృతిక కార్యక్రమాలలో, పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు,సర్టిఫికెట్లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ పాఠశాల డైరెక్టర్స్ బి. ప్రసాద్, జి.సుబ్బారావు,ముబీన్, పాషా, కే.శంకర్ ఉపాధ్యాయులు కే.రాజ్యం, రజియా, బ్యూలా రాణి, సంతోషి, లక్ష్మీ కమల,గిరిజ, స్నేహ లత, సంయోజిత, అనూష,ప్రియాంక,శ్వేత, హేమలత,ప్రేమ్ చంద్, వెంక టేశ్వర్లు (కరాటే మాస్టర్), రఘు(పీఈటి),పర్వతనేని నాగేశ్వరరావు(పెదబాబు) మరియ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## నిడమనూర్ నూతన ఎస్ఐగా ఉప్పు సురేష్

నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్4: నిడమనూరు ఎస్సైగా ఉప్పు సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన గోపాల్ రావు బదిలీపై విఆర్ కు వెళ్లగా, ఆయన స్థానంలో నకిరేకల్ లో పనిచేస్తున్న ఉప్పు సురేష్ నిడమనూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతలు పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ను అమలు చేసేందుకు.కృషి చేస్తానన్నారు



## లబ్ధిదారులు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కుందూరు వెంకట్ రెడ్డి

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 4: లబ్ధిదారులు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అనుమల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం అనుమల మండలం నాయుడుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆదేశానుసారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఇదొక వరమని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక రకాలైన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరుతుందన్నారు. నూతన రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు తలగం శెట్టి విజయ రామారావు, మాజీ ఎంపీటీసీ రమావత్ సర్దార్ నాయక్, మూడవత్ లక్ష్మణ్, కందుల మదన్ రెడ్డి, కాకర్ల చిరంజీవి, వడితవల్లి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### ఇద్దరు గంజాయి నిందితుల అరెస్ట్, రిమాండ్

#### 750 గ్రాముల గంజాయి, మోటార్ సైకిల్, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం

భువనగిరి రూరల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త : భువనగిరి మున్సిపల్ పరిధిలోని స్వర్ణగిరి కమాన్ సమీపంలో గంజాయి విక్రయతలను అరెస్టు చేసిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరా లిలా భువనగిరి రూరల్ సిఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వాహ నల తనిఖీ చేస్తుండగా అనుమాన స్పదంగా నెంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిల్ పై ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా జనగామ జిల్లాకు చెందిన బుర్ర రాజ్ కుమార్ , కుందనపు సాయి కుమార్, మరొక బాలుడు మైనర్ గా గుర్తించారు. వారి వద్ద నుండి గంజాయి, బైక్, మూడు ఫోన్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

### గుర్తు తెలియని మృతదేహం లభ్యం.

త్రిపురారం.(ప్రభాతవార్త): మండలంలోని కంప సాగర్ గ్రామ శివారులో నాగార్జునసాగర్ ఎడమ కాలువలో గురువారం రాత్రి 9 గంటల సమయంలో గుర్తుతెలియని యువకుడు మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై వై.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం సుమారు 2530 ఏళ్ళ వయసున్న యువకుడు మృతదేహం కనిపించగా అటువంటి పై ఎరుపు రంగు మొలతాడు, నల్ల రంగు డ్రాయర్ ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మృతుని కుడి చెయ్యి ఉంగరపు వేలుకు లక్ష్మీ మదేవి బొమ్మతో గల పంచలోహ ఉంగరం ఉందన్నారు పై ఆడవాళ్ళ ప్రకారం మృతదేహం ను గుర్తు పట్టిన వారు ఎస్ఐ త్రిపురారం 8712670196, ఎస్ఐ నిడమనూరు 8712670195, సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీస్ హాలియా8712670152 సమాచారం ఇవ్వాలన్నారు.

### దాడి చేసి గాయపర్చిన కేసులో మూడు నెలలు జైలు శిక్ష

మిర్యాలగూడ. ఏప్రిల్ 4 ప్రభాతవార్త: దాడి చేసి గాయపర్చిన కేసులో నిందితునికి మూడు నెలల పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ చేయాలని మిర్యాలగూడ న్యాయమూర్తి శిరీష శుక్రవారం తీర్పు ఇచ్చినట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. 2022 ఫిబ్రవరి 6న యాదగిరి పల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల తిరుపతి అనే వ్యక్తి కిరాణా షాప్ వద్దకు వెళ్ళాడు. అప్పటికే అక్కడ ఉన్న కొండేటి చరణ్, నక్క మధు అనే ఇద్దరు వ్యక్తులు తిరుపతితో గొడవపడి రాయితో ఎడమ మోకాలి వద్ద ముక్కు మీద కొట్టి గాయపరిచారు. ఘటన పై బాధితుడి అన్న ఆలకుంట సైదులు ఫిర్యాదు మేరకు అప్పటి మిర్యాలగూడ రూరల్ ఎస్సై నరసింహులు కేసు నమోదు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. నిందితుడు చరణ్ దీప్ పై నేరం రుజువు కావడంతో మూడు నెలలపాటు ప్రతి ఆదివారం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి లో సాధారణ సేవలు చేయడం తో పాటు వెయ్యి జరిమానా చెల్లించాలని తీర్పు ఇచ్చినట్లు ఎస్సై పేర్కొన్నారు. నిందితులకు శిక్ష పడడంలో పీపీ కృష్ణయ్య, కోర్ట్ కానిస్టేబుల్ మోనిక, కోర్ట్ లైసన్ అధికారులు నరేందర్, మల్లికార్జున్ లు సహకారం అందించినట్లు తెలిపారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

### కర్నాటి లింగారెడ్డి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 4: నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మరియు పైలాన్ కాలనీలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల 85 లక్షల మంది లబ్ధిదారులకు ఒక కోటి 81 లక్షల 676 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబంలో సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడానికి పూనుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు, పేద ప్రజలకు సన్న బియ్యాన్ని అందించేందుకే రైతులు పండించిన సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు జంగయ్య, బాలాజీ నాయక్ ,మంగాతా నాయక్, చిన్ని ,జనార్ధన్, యోహాను, సోషల్ మీడియా కన్వీనర్ మద్దాల భాను, షేక్ ఖాసీం, సంఘమిత్ర స్టోర్ వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి





**నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**

విద్యార్థులు ఎంచుకునే లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరము శ్రమించాలని నడిగూడెం తాసిల్దార్ వి. సరిత అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం స్కూల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. ప్రభుత్వము పేద విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యను బోధిస్తున్నారు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాసరి సంజీవయ్య మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్నారు అన్నారు. వీరి వెనక ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహము ఎంతగానో ఉందన్నారు. ఆత్మవిశ్వాసంతో చదువుకోవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. డాక్టర్ విద్యాసాగర్, ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ తాము కూడా రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగామన్నారు. రెసిడెన్షియల్ విద్య పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సమాజంలో గుర్తింపు కలగాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. చదువుతోనే విజ్ఞానము వస్తుందని ఆ తర్వాత జీవితములో స్థిరపడతామన్నారు. ఎంతోమంది విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఉన్నతంగా ఎదగటానికి తోడ్పడ్డాయి అన్నారు. విద్య అనే ఆయుధము క్రమం తప్పకుండా ఉపయోగించుకోవాలన్నారు. సాధించిన విజ్ఞానము జీవితాంతము ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వచ్చిన అతిథులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, ఎస్సార్ శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా కళ్యాణ మండప ప్రారంభ వేడుకలు

**నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**

దాతల దాతృత్వంతో నడిగూడెంలో శ్రీ కోదండరామ స్వామి దేవస్థానానికి అనుబంధంగా నిర్మిస్తున్న సీతారామ కళ్యాణ మండపంలో శుక్రవారం రోజు పుణ్యావాసనం, వాస్తు పూజ ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మండప నిర్మాణం కోసం స్థలమిచ్చిన దాతలతోపాటు నిర్మాణ పనులకు దాతృత్వం చాటుకున్న దాతలతో కమిటీ సభ్యులు ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణ కార్యక్రమానికి దాతృత్వం చాటుకున్న దాతలకు కమిటీ తరఫున అభినందనలు తెలిపారు. ఇంకా అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పూర్తి గావించేందుకు దాతలు ముందుకు వచ్చి కమిటీకి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. దేవాలయ పూజారి ఎస్సి వరదాచార్యులు మంత్రోచ్చారణలతో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం, కె వి ఎస్ ఎన్ గుప్తా, వందనపు సూర్యప్రకాశరావు, మహేష్, కొండా దుర్గారావు, గజ్జి అప్పారావు,



వందనపు మోహన్ రావు, దయాకర్ దివ్వెల శ్రీనివాసరావు చెల్లంచర్ల సత్యనారాయణ భువనగిరి ఉపేందర్, వందనపు కృష్ణమూర్తి కందిబండ అచ్చుయ్య బెల్లంకొండ సత్యనారాయణ కాసాని వెంకన్న, గుండు శీను బాణాల నాగరాజు కాసాని శివ, రామ్ రెడ్డి, లింగరాజు గంగరాజు, మోహన్, నరసింహారావు, సత్యనారాయణ, రాము, మహిళా భక్తులు, పాల్గొన్నారు.

## ఆడపిల్లలు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి



**మునగాల ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

ఆడపిల్లలు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బూర. సైదయ్య గౌడ్ అన్నారు. స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్ నందు విద్యార్థినీలకు ప్రత్యేకంగా నేడు గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పోలీసు డిపార్ట్మెంట్ కోదాడ షీ టీం ప్రతినిధులు జ్యోతి , కారింగుల కృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో బాలికలు ఆత్మవిశ్వాసం ,ఆత్మస్థైర్యం కలిగి ఉండాలని, నిత్యజీవితంలో ఎదురవుతున్న సమస్యలను స్వతహాగా పరిష్కరించుకునే సామర్థ్యం పెంపొందించుకోవాలని సూచించారు. నేడు ఆడపిల్లలకు ఎదురవుతున్న ఏ విధమైన సమస్యలనైనా పరిష్కరించుకునేందుకు తాము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ బండి సైదులు, శేష గాని . సురేష్ , గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ కన్వీనర్ కే గాయత్రి , ఉపాధ్యాయులు సిహెచ్ వాణి, కే రామలింగ చారి, పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రభాత వార్త:**



పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాసరి సంజీవయ్యకు వినతిపత్రం అందజేశారు. నెలవారీగా వేతనాలను చెల్లించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. పంచాయతీ కార్మికులకు రెండవ పిఆర్సి పరిధిలోకి తేవాలన్నారు. 510 జీవోను సవరించాలన్నారు. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఇందిరమ్మ గృహాలు అర్హులైన కార్మికులకు ఇవ్వాలన్నారు. . ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సిహెచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కంఠ మహేశ్వర స్వామి1.35 వేల విరాళం అందజేత

**మునగాల ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



మండల పరిధిలోని నారాయణగూడెం లో నూతనంగా నిర్మిస్తున్న కంఠ మహేశ్వర స్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సోమిరెడ్డి .వీరారెడ్డి రూ.1.35 వేలు దేవస్థాన కమిటీకి అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ, దేవి ఆలయం రేణుక ఎల్లమ్మ వన,మైసమ్మ ,శివలింగం ,నంది, వినాయకుడు, కౌండిన్య మహర్షి, పోతురాజు, కలకోడిపుంజు, ఈ విగ్రహాలకు దేవాలయానికి విరాళం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుడి పూజా కార్యక్రమాలు ఏప్రిల్ 15 తారీకు నుండి 20 తారీకు వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు . గ్రామస్తులు, భక్తుల సహకారంతో 18న ప్రతిష్ట ,అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాలకు మండల వ్యాప్తంగా హాజరుకావాలని గౌడ సంఘం పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్ సురగాని రాంబాబు గౌడ్ , తొండల. వెంకన్న, గండు.సైదులు పాల్గొన్నారు

## ముస్తాబైన అమీనాబాద్ రామాలయం

**అనంతగిరి ఏప్రిల్ 04 ప్రభాత వార్త :**

శ్రీరామనవమి మహోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర దేవాలయం లైటింగ్ కాంతులతో అంగరంగ వైభవంగా ముస్తాబయింది.ప్రతి ఏట మాదిగానే భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లకు సిద్ధం చేశారు.శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి విచ్చేసే భక్తులకు ఆటంకం తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేశారు. అర్చకుల వేదమంత్రాలతో భజన కార్యక్రమాలతో ప్రతిష్టాత్మకంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, భక్తులందరూ సీతారామచంద్రుల కళ్యాణాన్ని తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందాలని మాజీ సర్పంచ్ డా.ముత్తినేని కోటేశ్వరరావు కోరారు




## కవి సమ్మేళనం సద్వినియోగం చేసుకోవాలి

**అనంతగిరి ఏప్రిల్ ప్రభాత వార్త :**

నల్లగొండ జిల్లా చెరువుగట్టులో ఈనెల 6న శ్రీ శ్రీ సోమనాదేశ్వర విజ్ఞాన పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో సిలివేరి సాహితి కళాపీఠం వారిచే నిర్వహించే కవి సమ్మేళన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమన్వయ కర్త అనంతగిరి మండల వాసి ఎస్ లింగమూర్తి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.కవి సమ్మేళనం ఆలయ ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ సౌజన్యంతో నిర్వహించే కవి సమ్మేళనంకు ముఖ్య అతిథితులుగా డా.తండు కృష్ణ కౌడిన్య,రఘువీర్ ప్రతాప్ తోపాటు ఉభయ రాష్ట్రాల నుండి సుమారు 70 మంది కవులు హాజరవుతారని అన్నారు.అనంతగిరి మండలంలోని సాహిత్య అభిమానులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలి



**మునగాల ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కు సమ్మె నోటీసు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని తెలియజేస్తూ సమ్మె నోటీస్ ను అందించారు. గ్రామ పంచాయితీలలో 40 సంవత్సరాల నుండి పంచాయితీలనే నమ్ముకుని సేవలు చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనం అమలు చేయడం లేదని, ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని, అట్లాగే కార్మికులకు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి ప్రభుత్వమే కార్మికులకు వేతనాలు చెల్లిస్తారని ప్రకటించడం జరిగిందన్నారు. వెంటనే కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి వాసిమేకల వెంకటేశ్వర్లు, యూనియన్ మండల్ అధ్యక్షులు ఎల్ నాగార్జున, కార్యదర్శి మామిడి వెంకటేశ్వర్లు, నాయకులు ధారా రవికుమార్,శంకర్ , షేక్ సైద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక బ్రహ్మోత్సవాలు

**నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రభాత వార్త:**



మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల ఐదు నుంచి ఆరు వరకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మేరకు ఆలయాన్ని ముస్తాబు చేశారు. నేడు ఉదయం 6 గంటలకు శ్రీ కోదండరామ స్వామికి పంచామృత స్నానము నూతన వస్త్రాలంకరణ చేయనున్నారు. ఈనెల 6న శ్రీరామనవమి సందర్భంగా సహస్రనామార్చన విశేష హోమము స్వామివారికి కళ్యాణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశారు. ఈనెల ఆరవ తేదీన అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# సన్న బియ్యం పేదల పాలిట వరంసింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

*బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకం పేదల పాలిట వరం అని పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నెమరగొముల గ్రామంలో శుక్రవారం సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు అన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంకూరి కృష్ణ, కురిమిళ్ళ కృష్ణారెడ్డి, బాలయ్య, అంజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహాదేవపురం గ్రామంలో శుక్రవారం సన్న



బియ్యం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దండెం అనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం ప్రభాకర్, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కావాడపు శివారెడ్డి, స్వామి రెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలి

*భువనగిరి ,ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*

నూతన ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) దరఖాస్తులను పరిశీల కార్యక్రమాన్ని సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు., రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి ప్రభుత్వం సన్న బియ్యాన్ని 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు.. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి, సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా స్థాయిలో కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తోన్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి, 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఈ మేరకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించామని,



దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ దుకాణాల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోతున్నందున బియ్యం రవాణాను వేగవంతం చేయాలని, రేషన్ దుకాణాల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సంచుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సన్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి రోజా రాణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని ముస్లిం ల నిరసన

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

వక్ఫ్ సవరణ బిల్లు ను వెనక్కి తీసుకోవాలని భువనగిరి పట్టణం లోని అంబేద్కర్ చౌరాస్తా వద్ద శుక్రవారం ముస్లిం లు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు ఎండీ అతహార్ ఎండీ ఇంతియాజ్, అడ్వాకెట్ రహీం, గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,మత పెద్ద మోలానా ఫెరోజ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభ్నుత్వ కేవలం ముస్లిం సమాజాన్ని టార్గెట్ చేస్తూ మత స్వేచ్ఛ హక్కులను హరించే విధంగా వక్ఫ్ సవరణ బిల్లును ఉభయ సభలలో పాస్ చేయడం దురదృష్టకరమని ఇది ఎన్డిఏ ప్రభుత్వం అహంకార చర్య అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ముస్లిం ల ఓట్ల తో గద్దెనెక్కిన చంద్రబాబు నాయడు బీహార్ లో నితీష్ కుమార్ లు ఇట్టి బిల్లు కు మద్దత్తు ఇచ్చి ముస్లిం లను మోసం చేశారని దుయ్యబట్టారు. ఇది కేవలం,వక్ఫ్ బిల్లు పోరాటం కాకుండా,రాజ్యాంగ రక్షణ కోసం జరుగుతున్న యుద్ధమని స్పష్టం చేసారు. సిక్కులు,క్రైస్తవులు,దళితులు సహా పలు వర్గాలు మద్దతు ఇస్తున్నాయని,ఇది మత పరమైన పోరాటం



కాదని, ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటమని ఈ పోరాటానికి అందరు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో మరిన్ని నిరసన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించి ముందుకు వెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షైక్ మీరా,సలాఉద్దీన్, లయిక్ అహ్మద్,అభిద్ అలీ,రఫివుద్దీన్ గోరి, అమానతుల్లా,బుర్హాన్ షరీఫ్, ఇస్తియాక్, షకీల్, జహీద్, వాహిద్, సల్మాన్, అన్వార్,ఆరిఫ్, యును స్,జుబైర్,రియాజ్, అహ్మద్, అక్రమ్, నేహాల్, హఫీజ్,జ కీర్,నాయకులు ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, ప్రదీప్, కృష్ణా రెడ్డి, శివ పాల్గొన్నారు.

# జాతీయ విద్యా శాస్త్ర కోర్సు ద్వారా విద్యార్థులకు ప్రయోజనం

*బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

జాతీయ విద్య శాస్త్ర కోర్సు ద్వారా విద్యార్థుల అభ్యాసానికి ప్రయోజనం చేకూరుతుందని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎయిమ్స్ లో ఆరోగ్య నిపుణులైన ఉపాధ్యాయులచే ఐదు రోజులపాటు జాతీయ విద్యా శాస్త్ర కోర్సులు నిర్వహించారు. మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ డాక్టర్ లక్ష్మీ ్మ జ్యోతి తడి నేతృత్వంలో డాక్టర్ రోహిణి మోత్వాని, డాక్టర్ రేఖ ప్రియదర్శిని, డాక్టర్ అశుతోష్ లు విద్యార్థులకు బోధించారు. వివిధ విభాగాల నుండి 30 మంది ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు. ఐదు రోజులపాటు జరిగిన కోర్సుల ద్వారా బోధన పద్ధతులను మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో అకాడమిక్స్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్, జిమ్ మేర్ వైద్య విద్యా విభాగం ప్రొఫెసర్ డాక్టర్ జయ ప్రగసరసన్, డాక్టర్ లత చతుర్వేదుల, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ శివరామన్, డాక్టర్ రాజలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.






# సన్న బియ్యం పథకం పేదలకు గొప్ప వరం

*గుండాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*



పౌర సరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసే పథకం పేదలకు గొప్ప వరం లాంటిదని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు మహమ్మద్ షర్ఫోద్దిన్ అన్నారు. సన్న బియ్యం పథకం ప్రారంభంలో భాగంగా శుక్ర వారం గుండాల రేషన్ షాప్ లో లబ్ధిదారులకు అందజేశా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున ప్రతినెల బియ్యం అందించటం జరుగుతుందని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే మరిపడిగ గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమానికి ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు వెల్లంకి సోమనరసింహారెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూడపు కుమార్ ,నాయకులు బూడిద ఉప్పలయ్య ,సింగారం ఉప్పలయ్య ,రామ్మూర్తి ,సోమయ్య ,తాళ్లపల్లి లక్ష్మీ ్మనారాయణ, సిహెచ్. ఉప్పలయ్య ,బి.సోమయ్య ,డి .సత్యనారాయణ, వి దశరథ ,సింగారం రాజశేఖర్ ,పరశురాములు ,శ్రీను, అన్నెపర్తి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నెపర్తి నరసయ్య, కొడపర్తి భాస్కర్, దేవనబోయిన ఐలయ్య, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సొంతూరు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు



*బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాత వార్త:*

వైత్ టర్బో ప్రైవేట్ లిమిటెడ్ నాచారం హెచ్ఆర్ అల్లదుర్గం మహేష్ తన సొంతూరు కు సహాయం చేయాలన్న తపనతో తన కంపెనీ యాజమాన్యాన్ని మెప్పించి కొండమడుగు ఉన్నత పాఠశాలలో ఐదు లక్షల రూపాయలతో వంట షెడ్డు, ఆర్వో వాటర్ ప్లాంట్, సైన్స్ ల్యాబ్ పరికరాలు, ప్రహరి గోడ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ హెచ్ఆర్ అల్ల దుర్గం మహేష్ ను ఘనంగా సత్కరించారు. మహేష్ మాట్లాడుతూ సొంత గ్రామానికి తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి చేసే అవకాశం దొరకడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, ఏపీపీసి చైర్మన్ ఎరుకల నవ్య, పరిశ్రమ జనరల్ మేనేజర్ మనోహర్, పరిశ్రమ సెక్రటరీ ఇంద్రజ, కంపెనీ ప్రతినిధి నగేష్, పంచాయతీ కార్యదర్శి కేతావత్ అలివేలు, మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, సుర్వి వేణు గౌడ్, శివగల్ల ఇస్తారి, మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి, దేవస్థానం కమిటీ చైర్మన్ గాండ్ల బాల్ రాజ్, మాజీ ఉప సర్పంచ్ కడెం సాయిలు, మాదిరెడ్డి శివరామిరెడ్డి, కనక బోయిన రాజ మల్లేష్, కడెం పాండురంగం, దేశం శ్రీకాంత్, పట్నాల విజయసింహారావు, భానుచందర్, అల్లదుర్గం శ్రీనాథ్, దొడ్డి జంగయ్య, బాల్ రాజ్, శివలక్ష్మి ్మ, ఉపాధ్యాయులు ప్రభావతి, శ్రీధర్ రావు, బాలరాజు, హరిప్రసాద్, శోభారాణి, రాజేశ్వరి, కవిత, విజయలక్ష్మి ్మ, శైలజ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,4ఏప్రిల్,ప్రభాతవార్త:**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించి లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు లక్షల కోట్లు అప్పులు చేసి ఇష్టారా జ్యంగా రాష్ట్రాన్నా దోపిడీ చేసుకున్నారని,ఎవరికీ ఎలాంటి బిల్లులు చెలించకుండా పెండింగ్‌లో పెట్టిపోతే పదేండ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తూ సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికలతో 2025-26 బడ్జెట్ రూపొందించి ప్రజా పాలన సాగిస్తున్నామన్నారు.గ్రామలోని ఆడబిడ్డల భద్రత,శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు.మహిళల



ఆర్థిక స్వావలంబన కోసం ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు.అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ వేగవంతం చేస్తామని అన్నారు.రేషన్ కార్డుల ద్వారా వారికి నిత్యావసర వస్తువులు సరఫరా చేయడంద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కున్నట్లు వివరించారు. అనంతరం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,మాజీ ఎంపిపి భవాని పవన్‌కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ వద్య దేవేందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచులు ముచ్చర్ల యాదగిరి,అంగిరేకలు గోవర్ధన్, నర్స రెడ్డి,జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌యాదవ్, కోశాధికారి గునమోని కొండల్ యాదవ్,మాజీ ఎంపిటిఇసిలు కాసరం శ్రీను, నర్సింహ, చందూనాయక్, మాజీ జెడ్పీటిసి, హరి నాయక్,మాస మంజుల భాస్కర్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్,గ్రామశాఖ అధ్యక్షులు గోవింద్ రవి,దాసరి రాజు, మార్కెట్ డైరెక్టర్ హన్మనాయక్, ముషారఫ్, సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్,కోఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్ పాషా,తహసీల్దార్ రమాకాంత్‌శర్మ,ఎంపిడివో సుజాత,డిప్యూటి తహసీల్దార్ అర్షద్,రేషన్ డీలర్లు పంబలి వెంకటయ్య,సలీం, లబ్దిదారులు, పాల్గొన్నారు.

## గ్రామాల్లో పశు గ్రాసం కొరత

### దూర ప్రాంతాలనుండి కొనుగోలు చేస్తున్న రైతులు

**చండూరు,4ఏప్రిల్,ప్రభాతవార్త:**



చండూరు మండలంలోని వివిద గ్రామాలలో బోర్లు,చెరువులు ఎండిపోయి భూగర్భజలాలు అడుగంటి పశువులకు గడ్డి కరువయ్యింది.వివిద మండలాల్లో ,గ్రామాలలో పశువుల మేత కొరత ఏర్పడింది.దాదాపు 15 రోజులనుండి చండూరు మండలం మీదుగా 30నుంచి 40 ట్రాక్టర్‌లు వరిగడ్డికోసం దూర ప్రాంతాలనుండి తీసుకురావాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.ఒక గడ్డి కట్ట ఖరీదు 110రూపాయలనుండి 150 రూపాయలు,ట్రాక్టర్ కిరాయితో కలిసి రూ.200 అవుతుందని అన్నారు.వేసవికాలంలో పశువులకు ఎక్కువ మేత అవసరమువుతుందని,రెండు మూడు నెలలకు మూడు ట్రాక్టర్‌ల గడ్డి అవసరమవుతుందని,దూరాభారంతోపాటు,ఆర్థిక భారం పడుతుందని రైతులు అంటున్నారు.ఒకపక్క నీళ్లలేక వరి పొలాలు ఎండిపోయి ఆర్థికంగా నష్టంలో ఉన్న తమకు ఈ ఖర్చు భారంగా మారిందని అంటున్నారు.వరి చేతికి రాకపోగా పెట్టిన పెట్టుబడులకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక సతమతవుతున్నారు రైతులు.ఈ క్రమంలో పశువులకు మేత కొనుగోలు మరింత భారంగా మారిందని పలువురు రైతులు అంటున్నారు.నాంపల్లి,కనగల్,తదితర మండలాలనుండి ట్రాక్టర్‌లద్వారా వరిగడ్డి ఒక్కో రైతు పశుగ్రాసం నాలుగు నుంచి 5 ట్రాక్టర్లు కొనుగోలు చేస్తున్నారు.ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని,పశుగ్రాసంలో రాయితీ ఇచ్చి వరిగడ్డి ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

## లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ

**చండూరు,4ఏప్రిల్,ప్రభాతవార్త:**



ప్రతి ఒక్క పేదవానికి సన్నబియ్యం అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సన్నబియ్యం పంపిణి పథకం ప్రవేశపెట్టారని,పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలనే ఆలోచన చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం చండూరులోని రేషన్ షాపువద్ద ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి కుటుంబంలో సభ్యులకు ఒక్కొక్కరికీ ఆరు కిలోల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. .ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి,చండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాత వెంకన్నయాదవ్,మాజీ సర్పంచ్, నాయకులు కోడి గిరిబాబు,నల్లగంటి మల్లేశం,గండూరి జనార్ధన్,రేషన్ డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ

**కొండమల్లేపల్లి,4ఏప్రిల్,ప్రభాతవార్త:**



సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవనప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు.కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత సన్నబియ్యం పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు.ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం అందాలని,ఆకలికి గురికాకుండా సమృద్ధిగా ఉండేలా ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు.అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామన్నారు.బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్‌ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కమల వెంకటయ్యగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్‌రెడ్డి,మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి,గృహ నిర్మాణశాఖ పిడి రాజ్‌కుమార్,ఎంపిడివో బాలరాజురెడ్డి, తహసీల్దార్ ఎండి అన్వర్ హుస్సేన్,డిప్యూటి తహసీల్దార్ సివిల్ సప్లై హనుమంతు శ్రీనివాస్‌గౌడ్,ఆర్ఐ శ్రీనివాస్,ఉట్కూరి మేమన్‌రెడ్డి, బొడ్డుపల్లి సైదులు,ఖైసర్ ఖాన్,పసునూరి యుగేందర్‌రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు,కుంబం శ్రీనివాస్ గౌడ్,గంధం సురేష్,రేషన్ డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు శంకర్‌నాయక్,మండల అధ్యక్షుడు అమృతారెడ్డి,రేషన్ డీలర్స్ కమలా పాండునాయక్,విజయ్,శివయ్య,వివిద శాఖల మండల అధికారులు,కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**గట్టుప్పల్,4ఏప్రిల్,ప్రభాతవార్త:**

ఈ నెల 5న నల్లగొండ జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్,హెడ్ క్వార్టర్స్ నందు ఉదయం 9 గంటల సాయంత్రం 6గంటల వరకు జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఎస్పీ శరత్‌చంద్రపవార్ సారధ్యంలో నిర్వహించే యువతేజం జాబ్‌మేళాను గట్టుప్పల్ మండల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నామపురం,చేరుగూడెం గ్రామాల్లో యువతీ యువకులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా హైద్రాబాద్‌లోని ప్రధాన కంపెనీలలో 2500ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,పదవ తరగతి ఆపై విద్యార్హత గల నిరుద్యోగులు ఈ అద్భుత అవకాశాన్ని కోల్పోవద్దని పేర్కొన్నారు.యువతీ యువకులకు భవిష్యత్తును నిర్మించుకునేందుకు గొప్ప అవకాశమన్నారు.ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉద్యోగాలు పొందాలన్నారు.అభ్యర్థులకోసం బస్సు సౌకర్యంతోపాటు భోజన వసతి ఉంటుందని అన్నారు.ఉదయం 8గంటలకు గట్టుప్పల్‌నుండి బస్సు బయలుదేరుతుందని, తిరిగి సాయంత్రం గట్టుప్పల్ చేరుకుంటుందని అన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ 8712670185 నెంబర్ విలేజ్ పోలీస్ ఆఫీసర్లను సంప్రదించాలని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చండూరు రూరల్,4ఏప్రిల్,ప్రభాతవార్త:**



చండూరు మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి పల్లె వెంకన్న,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు,గండూరి జనార్ధన్,ఇరిగి రాజు,బోయపల్లి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యను పరామర్శించిన మార్కెట్ కమిటి చైర్మన్

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 4**

చిట్యాల అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య కాలుకి గాయమైన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోదా మోహన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, దార యాదయ్యలు శుక్రవారం ఆయన స్వగృహంలో కలుసుకుని పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**మునుగోడు,4ఏప్రిల్,ప్రభాతవార్త:**

అబద్దపు 6 గ్యారెంటీలతో,420 హామీలతో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిందని,హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు విమర్శించారు.శుక్రవారం గూడపూర్ గ్రామంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి 16నెలలు పూర్తి అయినా నేటివరకు ఒక్క పథకం కూడా పూర్తిగా అమలు చేయలేకపోయిందని, నిర్భంధాలు, నిరంకుశ పాలన కొనసాగిస్తుం దన్నారు. రైతుభరోసా, రైతుబీమా, మహిళలకు రూ.2500, వృద్ధాప్య ఫించన్, విద్యార్థులకు స్కూటీలు, దళిత బంధు, హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని, అస్తవ్యస్త పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. 166,167 బూత్‌ల వేముల శ్రీరంగం, మేడి పెద్దులు ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలపై అర్హులైనవారినుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఈ వినతులను స్థానిక ఎమ్మార్వోకు,జిల్లా కలెక్టర్ పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణుకుమార్, మాజీ జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్,జిల్లా బిజెవైఎం కార్యదర్శి, ఇప్పర్తి ఉప సర్పంచ్ పుల్కారం సైదులు,సీనియర్ నాయకులు ఖమ్మంపాటి నర్సింహ,కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి వెంకన్నగౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు కొత్త శంకర్,కార్యక్రమం ఇన్చార్జ్, బొలుగూరు కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి మొగుదాఆల లింగస్వామి,అక్కనపెల్లి సతీష్,బిజెవైఎం ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి వెంకన్న,మనోహర్,అఖిల్,రాజు, పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :** రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొ న్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం అమ్మడానికి వచ్చిన రైతులకు కనీస మౌలిక వసతులు కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, చిట్యాల, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్లు సుంకరి మల్లేష్ గౌడ్, ఏనుగు రఘుమారెడ్డి, ఎంపీడీవో ఎస్.పీ జయలక్ష్మి, ఎంఏవో పగిడ మర్రి గిరిబాబు, ఏఈవో మనీష, పంచాయతీ కార్యదర్శి పరమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, నాయకులు కోనేటి యాదగిరి, ఎద్దులపూరి కృష్ణ, బట్టు అయిలేష్, కాటం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

చిట్యాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



రైతు పండించడం ప్రతి దాన్యపు గింజను కొడుకులు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, ఎంపీడీవో జయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటం వెంకన్న, గుడిపాటి లక్ష్మీనరసింహ, బట్టు ఐలేష్, కోనేటి కృష్ణ, కోనేటి యాదగిరి, రెమడాల మధు తదితరులు ఉన్నారు.

## చదువుకున్న పాఠశాలకు చేయూత నందిస్తా

### పూర్వ విద్యార్థి, ఎన్నారై కొయగూర శ్రీనివాస్ (సన్నీ)



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :** తాను విద్యాబుద్దులు నేర్చుకున్న పెద్దకాపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆపాఠశాల పూర్వ విద్యార్థి, ఎన్నారై కొయగూర శ్రీనివాస్ (సన్నీ) పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో తాను చదువు కున్న జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్షరాలు నేర్పి ప్రయోజకులని చేసిన పాఠశాలలను ప్రతిఒక్కరు గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇప్పటికే పాఠశాలకు మైక్ సెట్, ప్రతి యేటా విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్స్, క్రీడా బహుమతులు అందించినట్లు తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రానున్న రోజుల్లో కూడా పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానన్నారు. ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు లుకెందర్ రెడ్డి ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధ, యశోధర, కైలాస్, లచ్చిరెడ్డి, యాదగిరి రెడ్డి, విజయలక్ష్మీ కృ, యుగేందర్ రెడ్డి, బ్రహ్మయ్య, రవీందర్, శ్రీనివాస్, వెంకటేష్, బుచ్చయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజి ధర్మకర్తను అభినందించిన చిరుమర్తి



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 4** చెరువుగట్టు దేవస్థాన పాలక వర్గ మాజీ ధర్మకర్త మాజీ వార్డ్ సభ్యులు వంపు శివ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివ పార్వతి బేకరి మరియు స్వీట్ హౌస్ ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య విచ్చేసి ప్రారంభోత్స వం లో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమ వేడుకలో చెరువుగట్టు మాజీ ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి,కమ్మంపాటి వెంకటయ్య,కొండూరు శంకర్,యానాల అశోక్ రెడ్డి, మేకల కరుణాకర్ రెడ్డి,బాలం భిక్షం,దొడ్డి నర్సింహ,గాదరి రాంబాబు,గాదరి దశరథ,మచ్చ లింగయ్య,చీర మల్లేష్,వంపు లింగయ్య,దాసోజు నర్సింహ చారి, పానుగుళ్ళ శంకర్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు 17మంది విద్యార్థుల ఎంపిక

చిట్యాల రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :

గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో నిర్వహించిన టీజీ సెట్ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలలో చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలకు చెందిన 17మంది విద్యార్థులు అర్హత సాధించి వివిధ గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ దోర్నాల శివ తెలిపారు. ఈసందర్భంగా ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు మేడి ప్రణవి, బాలగోని చందన, గోపగోని మనోజ్ఞ, జోగు యశశ్రీ, గరిసె లాస్యశ్రీ, ఆవుల వినీల, రెడపాక శశి, బస్సు ప్రజ్ఞ, పగిళ్ల రిషి, రెడపాక మౌర్య, సోమగోని నిఖిలేశ్వర్, రెడపాక తరుణ్, రిషివర్ధన్, మేడిపల్లి దిలీప్, చెరుకు సాత్విక్, కమ్మం సాయి అద్విత్, జోగు సాత్విక్ లను ఆయన ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మర్రి రామలింగం, జ్యోతి, శ్రేయ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలకు ఎంపికైన ఏపూర్ విద్యార్థులు



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :** గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో చేరేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో నిర్వహించిన టీజీ సెట్ 2025 ప్రవేశ పరీక్షల ఫలితాలను ఇటీవల విడుదల చేసింది. ఈ ఫలితాల్లో చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అర్హత సాధించి వివిధ గురుకుల పాఠశాలలకు ఎంపికైనట్లు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు గరిషె అంజయ్య తెలిపారు. ఈసందర్భంగా ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎంపికైన విద్యార్థులు పట్టాపురం హన్సిక, పట్టాపురం హన్వీకా, అచ్చిని రిషివర్ధన్, వలిగొండ ఇశాంత్లను ఉపాధ్యాయులతో కలిసి హెచ్ఎం శుక్రవారం అభి నందించారు. విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలలకు ఎంపిక కావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. కృష్ణ, బొడిగె నమఃశివాయ, అనసూయ, సరిత ఉన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం

### ఏఎంసీ చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి




**చిట్యాల రూరల్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :** వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయమని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్పర్సన్ నర్రా వినోద మోహన్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ బస్సు కూడలి వద్ద ఎంపీఎల్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. చలివేంద్రం ద్వారా మట్టి కుండల్లో చల్లటి నీళ్లు అందించడం ఆరోగ్యకరం అన్నారు. ఈ వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున నీటిని వృథా చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు వినయ్ రెడ్డి, మోహన్, పల్లవి, ఆసీఫ్, సాగర్ల నరేష్ యాదవ్, నాయకులు బూరుగు వెంకన్న, సిరిపంగి సంజీవ, నర్రా నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి నేషనల్ కోఆర్డినేటర్గా శ్రీనివాస్ నియామకం

నార్కట్పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 4

ఢిల్లీలోని ఏపిసి ఓ బి సి డిపార్ట్మెంట్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్( ఏఐసీసీ ఓబీసీ నేషనల్ చైర్మన్ )ఏఐసీసీ ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఇంచార్జ్ ఆఫ్ హైదరాబాద్ స్టేట్ అంబర్పేట్ శ్రీనివాస్ శుక్రవారం ఓబీసీ నేషనల్ కోఆర్డినేటర్గా నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలానికి చెందిన మేడబోయిన శ్రీనివాస్ యాదవ్ ఎంపిక చేశారు.శుక్రవారం ఈ మేరకు ప్రకటించడం పట్ల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు శ్రీనివాస్.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 4** వినియోగదారులకు నాణ్యమైన సేవ లందించి వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని అన్నారు చెర్వుగట్టు ఆలయ మాజీ చైర్మన్ రేగట్టె రాజశేఖర్ రెడ్డి.శుక్రవారం మండలంలోని చెర్వుగట్టు గ్రామంలోని చెరువుగట్టు దేవస్థానం మాజీ ధర్మకర్త వంపు శివ దంపతులు చెరువుగట్టులోని పార్వతమ్మ గుడి దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన నూతన బేకరి షాపు ప్రారంభోత్స వంలో పాల్గొన్న ఆయన బేకరి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ దోనాల శంకర్ రెడ్డి, సైదిరెడ్డి, గౌరిదేవి రాజు,కొమ్ము శ్రీను,బింపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

**కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



***పెద్ద అడిశర్ల పల్లి, 04 ఏప్రిల్, ప్రభాతవార్త:*** పిఏపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శుక్రవారం నాడు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు పదేండ్లు లక్షల కోట్లు అప్పులు చేసి ఇష్టారాజ్యంగా రాష్ట్రాన్ని దోపిడీ చేసుకొని ఎవరికి ఎలాంటి బిల్లులు చెల్లించకుండా పెండిగ్ లో పెట్టి పోతే..పదేండ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడ్తూ రాష్ట్రాని ప్రగతి పథంలో నడిపిస్తూ సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజల జీవితాల్లో మార్పు రావాలని లక్యంగా పెట్టుకుని ప్రణాళికలతో 2025 26 బడ్జెట్ రూపొందించి ప్రజా పాలన సాగిస్తున్నాం అని అన్నారు. గ్రామంలోని ఆడబిడ్డల భద్రత, శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పిం చారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా వారికి నిత్యావసర వస్తువుల సరఫరా చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలని ప్రభుత్వం లక్యంగా పెట్టుకున్నట్లు వివరించారు..ఇండ్లకు అర్హత పొందిన పేద కుటుంబాలకు గృహాల కల్పనలో ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. ఇప్పటికే నిర్మాణం లో ఉన్న ఇంటి పథకాలను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడానికి కృషి చేస్తున్నా మని తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ది దారులకు పంపిణీ చేయడం జరిగింది. కళ్యాణాలక్ష్మి షాది ముబారక్ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. మా ప్రభుత్వం సంక్షేమ పరిపాలనకు నిదర్శనం. పేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లిళ్ల తల్లి దండ్రులకు భారం కాకూడదు. ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు, ప్రతి అమ్మాయి జీవితాన్ని వెలుగులు నింపేలా చేయడం మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ మణిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాపరెడ్డి, తేరా సత్య నారాయణరెడ్డి, సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాధవి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డి, బ్లాక్ మండల అధ్యక్షులు బోడియా నాయక్, డిటిసిఎస్ హను మంతు శ్రీనివాస్ గౌడ్, మండల ప్రత్యేక అధికారి నాగమల్లేశ్వర్, తాహశిల్దార్, శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎల్ చంద్రమోళి, ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు పోతెం సహదేవుడు మాజీ సర్పంచులు గొర్ల సైదమ్మ శ్రీనివాస్, పల్లె సత్యనారాయణ, గణపురం శంకర్ బోల్లి గోర్ల కొండలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు,

# యాదవుల సంక్షేమానికి కృషి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



***దేవరకొండ, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:*** యాదవ కులస్తులు ఆర్థిక, సామాజికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్మించిన అఖిల భారత యాదవ సంఘం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, యాదవ సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదవుల ఆర్థిక అభివృద్ధికి అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు, ఆర్థిక అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని , వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసినప్పుడే విజయం సాధించడం సాధ్యమవుతుందని తెలిపారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా యాదవులకు రాజకీయ అవకాశం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. రాజకీయంగా, సామాజికంగా యాదవులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని, భవిష్యత్తులో కూడా సముచిత స్థానం కల్పించి, వారికి అండగా నిలుస్తానని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం యువత తలరాతను మార్చే విధంగా ఉందన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది యువత లబ్ధి పొందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం రూపకల్పన చేయడం జరిగింది అని చెప్పారు. ఈ పథకానికి రూ. 6 వేల కోట్లు కేటాయించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందని, పవిత్రమైన శాసనసభ నుంచి ఈ పథకాన్ని ప్రారంభించుకోవడం గర్వంగా, సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అనంతరం పట్టణంలో మద్దెలమ్మ ఆలయంలో నిర్వహించిన శ్రీ శ్రీ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి అమ్మవారిని దర్శించుకొని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, ప్రజా ప్రతినిధులు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి




***డిండి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*** రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను అమలు చేసి కనీస వేతనం ఇవ్వాలని, గ్రీన్ చానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే జమ చేయాలని ఏఐటీయుసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం డిండి మండల కేంద్రము లోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని గ్రామపంచాయతీల లో వేతనాలు 3 నెలల నుండి, 10నెలల వరకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని ,కార్మికులు జీతాలు నెలల తరబడి రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు, కార్మికుల పై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని ,నేరుగా బ్యాంకు ఖాతాలో వాళ్ల జీతాలు ప్రతినెల జమ చేయాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా అమలు చేయాలని ,అర్హత కలిగిన కార్మికులను పర్మనెంట్ చేసి వారి సమస్యలు పరిష్క రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్ల తో కూడిన మెమొరాండం ఎంపీడీవో కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బషిపాక లింగమయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రామవత్ జవహర్ లాల్,లాబాను,దావీద్, బుచ్చయ్య, లక్ష ్మయ్య , పర్వతాలు, లింగమ్మ, శాంతినాయక్, అంజయ్య, వెంకటయ్య, పరమేష్, భారతి, సుజాత, వాల్య, వెంకటమ్మ, సుక్య, అంజయ్య, బిక్షమయ్య, తదిరులు పాల్గొన్నారు.

# ఇంటర్వ్యూ నైపుణ్యాలపై విద్యార్థులకు శిక్షణ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 4** ఎంజియు కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో బీటెక్ మరియు ఎంసీఏ విద్యార్థులకు ఎబిలిటీ మరియు రీజనింగ్, ఇంటర్వ్యూ నైపుణ్యాలపై రెండు రోజుల శిక్షణ ఇచ్చారు. శిక్షకులు రామ్ మనోజ్ మరియు భాస్కర్ విద్యార్థులకు మెలుకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి డా॥ఎం. జయంతి పాల్గొన్నారు.



నల్లగొండ వార్త

# ఘనంగా మాజీ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి**



**కట్టంగూర్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** మండలంలోని ఐటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని రసూల్ గూడంనకు చెందిన మాజీ పిఎసియస్ చైర్మన్, టిఆర్ఎస్ మండల నాయకులు నూక సైదులు యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి కేక్ తినిపించారు. అదేవిధంగా సైదులుకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జెడ్పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్న రాజ్, రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, తండు సైదులు గౌడ్, మందడి సైదిరెడ్డి, ఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు వూట్కూరి ఏడుకొండలు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, మేకల రమేష్, గుండాల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుంభం రాములుకు ఘన నివాళులు

***డిండి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*** డిండి మండల పరిధిలోని కందుకూరు గ్రామ సిపిఐ సీనియర్ సభ్యులు అమరజీవి కామ్రేడ్ కుంభం రాములు ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్మించిన వారి స్మారక స్థూపానికి, చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి మైనోద్దీన్ గీతా పనివారల సంఘం రాష్ట్ర నాయకులు కొండ కోటయ్య, సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి రవీంద్రశర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, శాఖ కార్యదర్శి ఇడమోని శ్రీను, ఎండి జమీల్ పార్టీ సభ్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి**

**ఏప్రిల్ 4 ప్రభాతవార్త తిప్పర్తి** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధేయమని డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి అన్నారు తిప్పర్తి మండలం లోని ఇండ్లూర్. జొన్నలగడ్డ గూడెంలో . రాజుపేట. గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు మండలంలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయని మధ్య దళారులకు ఇవ్వకుండా కొనుగోలు కేంద్రంలోని విక్రయించి మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి లింగారావు. వెంకట్రాంరెడ్డి. బత్తిని మట్టయ్య. కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పల్లపు వెంకన్న. గోదా కృష్ణారెడ్డి .వాడాల వెంకన్న. వాడాల జానయ్య. మహేందర్. మాధవ రెడ్డి. మెరుగు వెంకన్న. ఎస్.కె రహీం. దాసరి వెంకన్న నిర్వాహకులు బిక్షమయ్య. రైతులు తదితరులు పాల్గొన్నారు



# అనంతగిరిలో ధాన్యం దళారుల దోపిడీ

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లేక అన్నదాతల అవస్థలు

*అనంతగిరి ఏప్రిల్ 04 ప్రభాత వార్త:*

ధాన్యం రైతులను ప్రభుత్వం దళారుల దోపిడీకి వదిలేసింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారుల ఇష్టారాజ్యంగా మారింది. మద్దతు ధర అమలు కావడం లేదు. దళారులు ఎంత ఇస్తే అంత తీసుకోవాల్సి వస్తోంది. ధాన్యం నిల్వ ఉంచుకునేందుకు వీలు లేదు. దీనికి తోడు తుపాను భయం వెంటాడుతోంది. పంట పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి. దీంతో, కళ్లాల్లోనే తక్కువ ధరకు ధాన్యాన్ని దళారులకు తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు కురవడంతో రైతులు సాగును త్వరగా ప్రారంభించారు. రబీ ఏసంగి సీజన్లో మండలంలో సుమారు 20 వేల 120 ఎకరాల్లో వరి సాగు చేశారు. 15 రోజుల క్రితం నుండి వరి కోతలు ప్రారంభమయ్యాయి. ధాన్యం కళ్లాల్లో ఆరబెట్టుకుంటున్నారు. ఎకరాకురూ. 40 వేల చొప్పున పెట్టుబడి అయింది. ధాన్యం సేకరణలో కాలయాపన చేస్తూ ప్రభుత్వం కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. దీంతో, రైతులు విధిలేక దళారులను ఆశ్రయిస్తూ తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోంది. మండలంలో ఇప్పటి వరకు 60 శాతం వరి పంట కోతలు



పూర్తయ్యాయి. ఎకరాకు కరూలు సోనా రకం 35 నుండి 40 బస్తాలు దిగుబడి వస్తోంది. ఈ ఏడాది ప్రభుత్వం క్వింటాలు ఒక్కంటికీ రూ. 2,330 మద్దతు ధర ప్రకటించింది. రూ. 1,900 మాత్రమే దళారులు, మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. పైగా తాలు, తేమ పేరిట కేజీలకు కేజీలు ధాన్యాన్ని అదనంగా తీసుకుంటున్నారు. దీంతో రైతులు రెండు విధాలా నష్టపోతునారు. ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# రామాపురానికి 191 ఇండ్లు మంజూరు

*మేళ్లచెరువు ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు శుక్రవారం ఇండ్ల నిర్మాణమునకు ముగ్గులు పోసి భూమి పూజ కార్యక్రమాలనునిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ రామాపురం గ్రామానికి చెందిన 191 మంది నిరుపేద కుటుంబాలకు ఇం దిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. వెంటనే ఇండ్ల నిర్మాణములను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి దొంత ాగాని శ్యామ్‌కుమార్‌తోపాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామపెద్దలు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొనా న్నరు.

# సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు



*మేళ్లచెరువు ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున న్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్ర నామ కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శన ం ప్రసాదాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలాచార్యులు, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య

*కోదాడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడుకున్న నాణ్యమైన సాంకేతిక విద్యను అందించటమే కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థుల కు, ద్వితీయ సంవత్సర విద్యార్థినిలు స్వాగతోత్స వ వేడుకలు నిర్వహించారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు. కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని, రెండు దశాబ్దాల నుండి వందలాది మంది



విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావుమాట్లాడుతూ కళాశాలలోని వసతులను విని యో గించుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ మాట్లా



డుతూ, కళాశాలలో చదువులతోపాటు కరికులం, కోకరికులం అంశాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో అర్హత కలిగిన అధ్యాపకులతో పాటు ల్యాబ్ లు, డిజిటల్ లైబ్రరీ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లోహెచ్ ఓడీలు ఎన్ రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, శివాజీ, ఎజాజ్ అధ్యాపకులు , విద్యార్థినులు,

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



*కోదాడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:*

వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైటెక్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. శుక్రవారం స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య అవసరాల కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి ప్రజలు, బాటసారులతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో నేటి నుండి వేసవి కాలం పూర్తయ్యేంతవరకు తాగునీరు పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, కిట్స్ మహిళా కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ, ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఒరుగంటి కిట్టు, ఉపాధ్యక్షులు యధా సుధాకర్, యాదా శ్రీనివాస్, పందిరి సత్యనారాయణ, ప్రకాష్ రావు, ఒరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



*తుర్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాత వార్త*

నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం తుర్కపల్లితో పాటు దయ్యం బండ తండాలో నిన్న కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగళ్ల వానకు నష్టపోయిన వరి చేనులు, మామిడి తోటలు, కూరగాయల తోటలను పరిశీలించారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంటలు అకాల వర్షాల వల్ల ఎన్ని ఎకరాలు నష్టపోయారని దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంటలను తోటలను పరిశీలిస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నష్టపోయిన ప్రతి రైతు యొక్క వివరాలు నమోదు చేసుకుని ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, ఆర్టికల్చర్ అధికారి సుభాషిని, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ మ్రబాయి, ఏఓ ఉమాశ్రీ ,అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా గోపూజ

*హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్4, ప్రభాతవార్త:*



హు జూ ర్ న గ ర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దివ్యక్షేత్రము లో సాంప్రదాయబద్ధంగా గోపుజాను నిర్వహించారు. వేకువజామున స్వామివారికి ప్రాతఃకాల, నిత్యఅర్చనల అనంతరం గోదాదేవి అమ్మవారి ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. తదుపరి గోపూజను అర్చకులు శాస్త్రోక్తంగా జరిపారు. ఈ పూజల్లో దాతలు వీరవెల్లి కిషోర్ నవ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు స్వామివారి దర్శనం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ గోదావేణుగోపాల భజనభక్త బృందం ఆలపించిన భజన లు భక్తులను అలరించాయి . ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య గౌడ్, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్‌కుమార్, మేరీగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్, పెనుబేల్లి హను మంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారాచార్యులు, ఈవో ఎంపీ లక్ష్మణరావు, గెల్లి అప్పారావు, యరగాని గోపాలం, కొత్త ప్రవీణ్, అనిల్ కుమార్, నరసయ్య, అశోక్, రాధ, ప్రవల్లిక, పుష్ప, నవ్య, సీతమ్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కె ఆర్ ఆర్ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి

*కోదాడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:*

స్థానిక కె ఆర్ ఆర్ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలవార్షికోత్స వ సభలో మాట్లాడుతూ కొండపల్లి రాఘవమ్మ రంగారావు కోదాడ ప్రాంత విద్యాభివృద్ధి కోసం 55 ఎకరాలు దానం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమన్నారు. వారి ఆశయం కలలు నెరవేర్చే విధంగా కేఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతామని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త కోర్సులు పీజీ కోర్సులుమంజూరు చేయడంతో పాటు కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. కళాశాల విద్యార్థులను చూస్తుంటే ఆర్కిటెక్ ఇంజనీర్ గా చదివిన రోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్తో పెడదారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని వాటి నుంచి బయటపడి మంచి పుస్తకాలను చదివి గొప్పగా రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలన్నారు. కళాశాలకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హడస రాణి కళాశాల అభివృద్ధి నివేదిక చదివి వినిపించి కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత హోదాలో ఉన్నారని అందరూ కళాశాల అభివృద్ధి కోసం కృషిచేసి నాటి పూర్వ వైభవం కళాశాలకు తేవాలని పిలుపునిచ్చారు. వివిధ సబ్జెక్టులలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు, క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే

*మిర్యాలగూడ,ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణంలో ఇండ్లు, భూములు కోల్పోయిన 112మందికిశుక్రవారం హైద్రాబాద్ ప్రగతి భవన్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలుఅందజేశారు. బాధితులు ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం పట్ల మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)కళ్ల వెంట అనందభాష్పాలు రాలాయి. ప్లాంట్ నిర్మాణం కోసం తమ భూములు ఇచ్చిన వందలాది గిరిజన కుటుంబాలుఎమ్మెల్యేగా తన గెలుపుకు అందించిన సహకారం మరవలేనిది అన్నారు. బాధితులకు సత్వరన్యాయం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా



మిగతా ల్యాండ్ లూర్స్‌కి ఉద్యోగాలతో పాటు అర్హులైన గిరిజనులకు ఇందిరమ్మఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అయన వెంట ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లున్నారు.




## లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో అన్నప్రసాదం చేయడం అభినందనీయమం

### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

విద్యనభ్యసిస్తున్న నిరుద్యోగులకు లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో అన్న ప్రసాదం అందించడం అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌నారాయణ్‌అమిత్ అన్నారు. లయన్స్‌క్లబ్, రైస్‌మిల్లర్స్ సహకారంతో 22వ రోజు అన్న ప్రసాదం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అయన పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉద్యోగ పరీక్షలకు సిద్దమవుతున్న అవుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి అనుకున్న లక్ష్యాన్నిసాధించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు తాము కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ తహశీల్థార్ హరిబాబు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య, ట్రెజరర్ బిఎంనాయుడు, తెలంగాణ రాష్ట్ర మిల్లర్స్



అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, ఏచూరి మురహరి, భాగ్యలక్ష్మి,రాష్ట్ర నాయకులు కోలా సైదులుముదిరాజ్, వెంకటేశం, రాంబాబు, కర్ర రాంరెడ్డి, సామా శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్‌రెడ్డి,మిట్టపల్లి విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మండల పశువైద్యాధికారిణి డాక్టర్ దుర్గారమాదేవి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



గొర్రెలకు తల్లి వ్యాధి సోకుతున్నందున పశు వైద్యులు అందిస్తున్న ఉచిత టీకాలను సద్వినియోగంచేసుకోవాలని మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి అన్నారు.శుక్రవారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో ప్రభుత్వం ఉచితంగా అందించిన టీకాలను సుమారు 2వేల గొర్రెలకు వేసినట్లు అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెల సంఘం అధ్యక్షుడు బొడ్డు సోమలింగంయాదవ్, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీకాంత్, ఓఎస్‌లు నారాయణ,విజయ, నర్స్య, గోపాలమిత్రులు ప్రభాకర్, సందీప్, అశోక్, హరి, విజయ్, పశుమిత్ర నాగమణి, గొర్రెలపెంకదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుఅన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లిలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లఅదేశాల మేరకు ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యాన్ని స్థానిక గ్రామపంచాయతీలో గ్రామ అధ్యక్షుడు జంగిలి లింగయ్యయాదవ్, శిరిషలాసాలయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదులుమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం, అభివృద్ధి కొరకు పనిచేస్తుందని, అందుకు నిదర్శనమే ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ప్రభుత్వ చౌకదారాల దుకాణం వినియోగదారులందరికి ప్రతినెల యూనిటికి అరు కిలోల చొప్పున పంపిణీ చేస్తుందన్నారు.దొడ్డు బియ్యం ద్వారా సాగిస్తున్న రేషన్ బియ్యం దందాలు అరికట్టేందుకు ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యంపథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, బదావత్ ప్రతాప్‌సింగ్, దామా సైదులు, దీరావత్‌లింగానాయక్, ఇస్లావత్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. నిరుపేదల అకలి తీర్చిది సన్న బియ్యం పథకం: నిరుపేదల అకలి తీర్చేందుకు ప్రభుత్వ



చౌక ధరల దుకాణాల ద్వారా అందిస్తున్నసన్న బియ్యం పథకం దేశానికే అదర్శమని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు మహ్మద్ అరీఫ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని 23,24,39 వార్డులో ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్నికాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా చైర్మన్ ఎంఎ సలీం, చాంద్ సుల్తానాలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదల సంక్షేమ పథకాలు అందిస్తున్న సిఎం రేవంతర్‌రెడ్డి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్‌అర్,ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జూనియర్ లెక్చరర్ గా ఎంపిక

*మాడుగులపల్లి, ఏప్రిల్ 04ప్రభాతవార్త*



మండలంలోని, మార్రిగూడెం గ్రామానికి చెందిన జి శ్రవణ్ రెడ్డి నీరు పేద కుటుంబం లో పుట్టినప్పటికి, కష్టపడి, పట్టుదలతో చదివి, పంచాయతీ కార్యదర్శి గా, ఉద్యోగం చేస్తూనే, జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి సన్నద్ధమై ఇటీవల వెలువడిన జె ఎల్ ఫలితాలతో, తెలుగు విభాగం లో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం పొంది గ్రామం, మండలంలోని పలువురికి, ఆదర్శంగా నిలవడం తో పాటు కన్న, తల్లి దండ్రులకు, చదువుకున్న పాఠశాల, కళాశాల కు, చదువు నేర్పిన గురువులకు పేరు తెచ్చినందుకు సంతోషంగా ఉందని చదువుకు, ఉద్యోగానికి, పేదరికం అడ్డుకాదని ఈ సందర్భంగా శ్రవణ్ కు పలువురు అభినందనలు తెలిపారు

## అన్నదాతకు మద్దతు ధర కరువు

*మిర్యాలగూడ. ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన అన్నదాతకు మద్దతు ధర కరువైంది. ప్రభుత్వం ఆదేశాలు బేఖాతారు చేస్తున్న రైస్ మిల్లర్లు సిండికేట్ గా మారి ఇతర జిల్లాల నుంచి వచ్చే ధాన్యం కొనుగోలు కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండడం తో స్థానిక రైతులు అయోమయనికి గురవుతున్నారు. దీనికి తోడు వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో మిల్లర్లు క్వింటా కి గరిష్టంగా రూ. 2200 మాత్రమే ధర చెల్లిస్తున్నట్లు పలువురు రైతులు పేర్కొంటున్నారు. అధికార యంత్రాంగం ముందుచూపు లేక అన్నదాతలు తాము పండించిన ధాన్యన్ని మిల్లర్లు పెట్టిన ధరకే అమ్ముకుంటున్నారు. .. ఎమ్మెల్యే ఆదేశాలు బుట్ట దాఖలు గత ఖరీఫ్ సీజన్ లో నే మిల్లు ల వద్దకు ధాన్యన్ని తీసుకోచ్చే రైతులందరికి కచ్చితంగా కనీస మద్దతు ధర రూ. 2320 చెల్లించాలని ఆదేశించారు. రబి కొనుగోలు ప్రారంభించిన మద్దతు ధర ఆదేశాలను బుట్ట దాఖలు చేసి బరి తెగిస్తున్నారు. .. బ్రోకర్స్ ద్వారా ఇతర జిల్లా ల ధాన్యం కొంటున్న మిల్లర్లు స్థానికంగా ఉత్పత్తి అయిన ధాన్యనికి తక్కువ ధర ఇస్తున్నారు. సైలో నిండినదంటూ చెబుతున్న మిల్లర్లు రాత్రి వేళలో వందలాది లారీలు డీ సీ ఎం ల ధాన్యన్ని దిగుమతి చేసుక్నుటున్నారు. బ్రోకర్ల సాయంతో ధాన్యన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. రాత్రి వేళల్లో సరి హద్దులు దాటించి భారీ స్థాయిలో ధాన్యం దిగుమతులు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఖరీఫ్ నాటి ధరలేవి ?: గత ఖరీఫ్ సిజన్ లో మద్దతు ధర కి మించి క్వింటాలుకు రూ. 2800 వరకు చెల్లించి మిల్లర్లు కొనుగొలు చేశారు. కానీ రబీ సిజన్ ప్రారంబంలోనే చేతులు ఎత్తి వేయడం అనుమానాలకు తావిస్తుంది. కనీస మద్దతు ధర కూడా చెల్లించక పోగా దిగుమతులకు స్థలం లేదని గేట్లు మూసి వేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ. 2320 ఉండగా మిల్లర్లు కేవలం రూ. 2100 నుంచి 2200 మాత్రమే ఇస్తున్నారు.కొన్ని మిల్లులు అసలు ధాన్యం కొనుగొలు చేయడంలో అసక్తి చూపడం లేదని రైతులు వాపోతున్నారు. బారీగా నష్టపోతున్న రైతులు : వరి సాగులో పెట్టుబడులు పెరిగి అవస్థలు పడుతున్న రైతులు ధాన్యం విక్రయంలో నష్టాలను చవిచూడాల్సిన పరిస్దితి నెలకొంది.



గిట్టుబాటు ధర వస్తాదని అశించి రబిలో సన్నాలు సాగు చేసిన రైతులకు మద్దతు ధర దక్కక పోగా బోనస్ రూ. 500 కూడా నష్టం వాటిల్లితుంది. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా లక్షల క్వింటాళ్ల ధాన్యం విక్రయాలు జరిగి రైతులకు కోట్ల రూపాయలు నష్టం జరిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొరవడిన నిఘా: మిర్యాలగూడ నియోజకవర్గంలో వందకు పైగా మిల్లులు ఉండటంతో ధాన్యం అమ్మకాల కు ఇతర జిల్లా ల నుంచి ధాన్యం వస్తుంది. అయితే మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి తక్కువ ధర చెల్లిస్తుండడంతో గతంలో జిల్లా బోర్డర్ల వద్ద రెవిన్యూ పోలీసుల ఆధ్వర్యంలో నిఘా పెంచి చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. దీంతో మద్దతు ధర కంటే ఎక్కువ లాభం కలిగింది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేక పోవడం తో మిల్లర్లు తక్కువ ధర చెల్లిస్తూ ఇతర ప్రాంతాల నుంచి యదేచ్చగా ధాన్యం కొంటున్నారు. వీటిని నియంత్రించాల్సిన అధికారుల జాడే లేదు. గతంలో మిల్లు పాయింట్ల వద్ద మద్దతు ధర చెల్లించే చర్యలు తీసుకున్నారని, ప్రస్తుతం ఆ పరిస్దితి లేదని ఓ రైతు నేరుగా కలెక్టర్ కు ఫోన్ లో ఫిర్యాధు చేసినట్టు సమాచారం. మద్దతు ధర చెల్లించని మిల్లులపై చర్యలేవి : ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లించని మిల్లుల పై చర్యలు తీసుకొవడంలో అధికారులు నిరక్ష ్యం చేస్తున్నారనే ఆరోపణాలు ఉన్నాయి. కనీస మద్దతు ధర రూ. 2320 కి గాను కేవలం రూ. 2100 లకే ధాన్యం కొనుగొలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. శెట్టిపాలెం సమీపంలో ఉన్న మిల్లర్లు గత నాలుగు రోజుల నుంచి తక్కువ ధరకే కొనుగొలు చేస్తు కొనుగోలు లేదంటూ గేట్లు మూసి వేస్తున్నారు.

# ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం

**-రైతుల బోనస్ వాగ్దానం బోగస్**
**- సంపాదనలో పోటీపడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులు**
**- మాజీ మంత్రి జగదీశ్వర్**

*నేరేడుచర్లఏప్రిల్4 ప్రభాతవార్త*

.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కొత్త సమస్యల సృష్టిస్తూ ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిందని మాజీ మంత్రి .శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి విమర్శించారు, ఆయన శుక్రవారం మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించి, ప్రతిష్టించిన సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలం పంట కోతలు ముమ్మరంగా సాగుతూ 50 శాతానికి పైగా పూర్తయినప్పటికీ ప్రభుత్వం ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించలేదన్నారు, గత వానాకాలం పంటలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుకు ఇచ్చిన 500 బోనస్ అమలు చేయకుండా బోగస్ పథకంగా మార్చారని విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు పంటలు పండగ ఏ పంటలో ప్రభుత్వం ఎంత ధాన్యం కొనుగోలు చేసింది రైతులకు చెల్లించిన చెల్లింపుల వివరాలు వెల్లడించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సవాల్ విసిరారు, రైతుబంధు, రుణమాఫీ, బోనస్ లపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు సరైన సమాధానాలు చెప్పడం లేదని అన్నారు,మంత్రులు గాలిలో తిరు



గుతూ గాలి మాటలు చెబుతూ కాలం వెలుబుచ్చుతున్నారని ఎద్దేవా చేశారు, ప్రభుత్వం చేపట్టిన ప్రతి పని సక్రమంగా అమలు చేయక కోర్టులు జోక్యం చేసుకునే పరిస్థితి నెలకొని అభాస పాలవుతుందన్నారు, సెంట్రల్ యూనివర్సిటీ వివాదంతో దేశంలో రాష్ట్రానికి చెడ్డ పేరు వచ్చిందని విచారం వ్యక్తం చేశారు, గత 10 సంవత్సరాలా లో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పచ్చదనాన్ని 7.50 శాతం పెంపొందించి వన సంపదను సృష్టించగా ప్రస్తుత ప్రభుత్వం ఒకేరోజు 100 ఎకరాలలో చెట్లను నరికివేసి పర్యావరణాన్ని దెబ్బతీసి చరిత్ర సృష్టించిందని విమర్శించారు, ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కి ఉపయోగపడే విధంగా కాకుండా బంధుమిత్రులకు ఉపయోగపడే విధంగా పనులు చేపడుతుందన్నారు, ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నాయకులను విద్యార్థులను గృహ నిర్బంధించడం అరెస్టు చేయడం అమానుషమన్నారు, పాలనలో విఫలమైతే ప్రజలు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు, మంత్రులు కాళేశ్వరం ప్రాజెక్ట్ అబద్ధమని ప్రచారం చేస్తున్నారని తాము ప్రాజెక్టుపై నిలబడి ప్రసంగించామని ఆ ప్రసంగాలను ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం కేసులు నమోదు చేసిందని అలాంటప్పుడు కాళేశ్వరం అబద్ధం ఎలా అవుతుందని



ప్రశ్నించారు, ప్రభుత్వం అబద్ధాలతో మోసాలతో పోలీసు జులుంతో పాలన కొనసాగిస్తుందన్నారు, సంపాదనలో ముఖ్యమంత్రి మంత్రులు పోటీపడుతున్నారని ఆరోపించారు, ఎన్నికలు ఎప్పుఢ/ వచ్చినా ప్రజలు బి ఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అందుకే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం లేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేసిన మోసం పై ప్రజలే తిరుగుబాటు చేస్తారని అన్నారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ , అరిబండి సురేష్ బాబు ,దొండపాటి అప్పి రెడ్డి అన్నపురెడ్డి నారాయణరెడ్డి,కొప్పుల సైదిరెడ్డి , జీడి బిక్షం, కడియం వెంకట్ రెడ్డి చెన్నబోయిన సైదులు, నెమ్మది బిక్షం, గారు , చందమల్ల జయ బాబు యల్లబోయిన లింగయ్య యాదవ్, చిత్తలూరి పెద్ద సైదులు, శ్రీహరి , పల్లెపంగ నాగరాజు, ఇంజమూరి రాములు , అనంతు శ్రీనివాస్ గౌడ్ , వస్కుల సుదర్శన్ ,రాపోల్ నవీన్ ,చిట్యాల శ్రీనివాస్, శ్రీరామ్ మూర్తి ,నందిపాటి గురవయ్య , గంట చిన్న మల్లారెడ్డి , కరణం నరసయ్య, భాస్కర్ ,లంకెపల్లి నాగార్జున , లకుమల్ల రవీందర్, కటికోల లక్ష్మీ నారాయణ గౌడ్ ,కరణం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదుల రక్షణ కోసం సమగ్ర చట్టాన్ని రూపొందించాలి

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త :*

న్యాయవాదుల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సమగ్ర చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పరచాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది నూతి సురేష్ పై కొందరు దుండగులు ఇనప రాడ్డుల తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన ను ఖండిస్తూ దాని కి నిరసనగా శుక్రవారం హుజూర్ నగర్ లో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు సముదాయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదు లు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇటీవల కాలంలో తరచుగా దేశ వ్యాప్తంగా న్యాయవాదుల పై భౌతిక దాడులు అధికమయ్యాయని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ కు ముఖ్యం గా న్యాయ



వ్యవస్థ కు గొడ్డలి పెట్టు అని ఆవేదన వ్య క్తం చేశారు. రాజ్యాంగాన్ని అనుసరించి రూపొందించబడిన చట్టాలను గౌరవిస్తూ విధేయులు గా ఉంటూ తమ వద్దకు వచ్చిన కక్షి దారు ల కొరకు చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తు వారికి న్యా యాన్ని అందించడం కోసం కృషి చేసే న్యాయవాదుల పై భౌతిక దాడులు జరపటం అత్యంత అమానవీయ చర్య అన్నారు. ప్రభు త్వం ఇలాంటి విషయంలో కఠినంగా వ్యవహరించి దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోని శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగంగా ముందు గా విధుల బహిష్కరణ కార్యక్రమానికి సహకరించాలని కోరుతూ బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను రెండవ అద నపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య శ్రీ లకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాస రావు, జక్కుల నాగేశ్వర రావు సుంక రి ప్రదీప్తి, తెప్పని శ్రీలక్ష్మి, చేకూరి శృతి, కుక్కడపు బాలకృష్ణ, ధూళిపాల శ్రీని వాసరావు, చనగాని యాదగిరి, చల్లా కృష్ణయ్య, చక్రాల వెంకటేశ్వర్లు, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, ఉదారి యాదగిరి, బానోతు శ్రీను నాయక్, నాగూర్ పాషా, శివ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు తపస్ కాలం ఎంతో విలువైనది



*మఠంపల్లి. మార్చి 04 ప్రభాతవార్త.*

క్రైస్తవ భక్తులకు మార్చి 5వ తేదీ నుండి ఏప్రిల్ 19వ తేదీ వరకు జరుగు తపస్ కాలం అత్యంత విలువైనదని బిషప్ కరణం ధమన్ కుమార్ అన్నారు శుక్రవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని శుభవార్త చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తపస్ కాలంలో క్రైస్తవుల యొక్క జీవన విధానం ఎలా ఉండాలో భక్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ మార్టిన్ పసల, బాల, సాగర్, చిన్నపరెడ్డి, క్రీస్తు రాజు పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. మార్చి 04 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సీతారాముల కల్యాణోత్సవాలకు ముస్తాబైన రామాలయాలు





*నేరేడుచర్ల ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నేరేడుచర్ల పట్టణము మండలంలోని రామాలయాలను ఆయా ఆలయ కమిటీలు ముస్తాబు చేశారు, నేరేడుచర్ల లోని అయోధ్య రామాలయం , తహసిల్దార్ కార్యాలయం సమీపంలోనిశ్రీకోదండ రామాలయం శివాజీ నగర్ లోని రామాలయం, విద్యానగర్ రామాలయం, అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో, ప్రధాన కూడలి వద్ద గల రామాలయం మండలంలోని దిర్శించర్ల, కందుల వారి గూడెం, కల్లూరు ,పెంచికల్ దిన్న, దాచారం, మేడారం, తదితర గ్రామాల లోని రామాలయాలతో పాటు ఆయా గ్రామాల్లో వీధుల్లో సీతారామచంద్ర కళ్యాణం ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాణ కమిటీలు ఏర్పాట్లను పూర్తి చేశారు, ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ మహోత్సవాలను నిర్వహించడానికి ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేశారు, ఆయా దేవాలయాల లో సుప్రభాత సేవ, ఆరాధన ,బాలబోగము, నివేదన, అంకురార్పణ, రక్షాబంధనము, ద్వారా తోరణపూజ ,నిత్యహుమము ,ఆలయ బలిహరణ, తదితర పూజా కార్యక్రమాలు వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా వేద పండితులచే నిర్వహిస్తున్నారు, ఆయా ఆలయాల్లో వీధుల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మంటపాలలో పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి , ఆలయ పరిసర ప్రాంతాల్లో షామియానాలు వేసి మేళతాళాలతోకళ్యాణ ఉత్సవాలను నిర్వహించనున్నారు, కళ్యాణం అనంతరం భక్తులకు బెల్లం పానకం వడపప్పు అన్నదానాలు సాయంత్రం ఊరేగింపు నిర్వహించడానికిఆలయ కమిటీలు సర్వం సిద్ధం చేశారు,

## డ్రగ్స్ పై పోరాటానికి యువత ఉద్యమించాలి



*నేరేడుచర్ల ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

డ్రగ్స్ పై పోరాటానికి యువత ఉద్యమించాలని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డిఎస్ పి బిక్షపతి అన్నారు, శుక్రవారం నేరేడుచర్ల లోని స్పందన జూనియర్ కళాశాలలో డ్రగ్స్ అవగాహన పోస్టర్ నుఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల కళాశాలల విద్యార్థులు, యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 16న యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలలో విద్యార్థులకు అవగాహన ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణయాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి యాంటీనార్కటిక్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రశంస పత్రాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ యడవల్లి వెంకటరెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ స్వామి పాల్గొన్నారు.

## నష్టపోయిన బాధితులను ఆదుకుంటాం. ప్రభుత్వ విప్

తుర్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

అకాల వర్షంతో పంట పొలాలు, మామిడి తోటలు నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రముతో పాటు మంచి రోని మామిండ్ల, దయ్యం బండ తండా గ్రామాల్లో అకాల వర్షంతో నష్టపోయిన పంట పొలాలను, తుర్కపల్లి మండల కేంద్రంలో మహమ్మద్ షరీఫ్ మామిడి తోటను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో నష్టపోయిన పంటలను అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి రిపోర్ట్ అందించాలని సెల్ఫోన్ ద్వారా కలెక్టర్ తో మాట్లాడారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నష్టపోయిన రైతు కుటుంబాలను ఓదార్చి తాను అండగా ఉంటామని, నష్టపోయిన బాధితులు అధైర్య పడద్దని ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు



ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్, రెడ్డి తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ ్మబాయి, మండల వ్యవసాయ అధికారి ఉమాశ్రీ ,నాయకులు బోరెడ్డి రామ్ రెడ్డి పడాల చంద్రం, సోమొల్ల వెంకటేశం ,బోరెడ్డి మహిపాల్ రెడ్డి, రామగోని వెంకటేష్ గౌడ్ ,ఎండి యాకూబ్ ,వల్లపు రమేష్, రైతులు పాల్గొన్నారు




## సరైన వేలం రేటుకు పాట రాకపోవడంతో వాయిదా

రాజాపేట, ఏప్రిల్ 4 ప్రభాతవా ర్త



ప్రతి గురువారం రాజాపేట లో జరిగే సంత వేలంపాట సరైన ధర రాకపోవడంతో వాయి దా వేస్తున్నట్లు పంచా యతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం రాజపేట లోని మహాత్మా గాంధీ కూడలి వద్ద సంత వేలం పాట నిర్వహించారు. ఏడుగురు పదివేల రూపాయల చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనగా 80,000 రూపాయలకు అధికంగా తైబజార్ వేలం పాట పాడడంతో, డి ఎల్ పి ఓ ఆదేశాల మేరకు 7వ, తేదీ సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు మరోసారి వేలంపాట కొనసాగించనున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 వరకు తై బజారు వసూలు చేసుకోవచ్చని చెప్పారు. ఏడవ తేదీ ఉదయం 10 గంటల వరకు పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని కార్యదర్శి తెలిపారు. వేలం పాట దక్కించుకున్న వెంటనే 50!! తిరిగి మూడు నెలల తర్వాత మిగిలిన 50!! డబ్బులు చెల్లించాలని లేనిపక్షంలో దైబజార్ వేలంపాట రద్దు చేయబడుతుందన్నారు.

# హెచ్ సి యు భూములను అమ్మితే సహించేది లేదు

### ప్రజల పట్ల నిరక్ష్యం, నిరసనలు, నిర్భంధాలు
### చరిత్ర హీనుడిగా రేవంత్ రెడ్డి మిగిలిపోతారు:సునీత

ఆలేరు ఏప్రిల్ 4 ప్రభాతవా ర్త

తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల పట్ల నిరక్ష ్యం నిరసనను నిర్బంధాలు పాలన కొనసాగిస్తున్నారని ఆలేరు మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మూసీ ప్రక్షాళన, హైడ్రా,లగచర్ల పేర్లతో కాలయాపన చేస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలో 16 నెలల కాంగ్రెస్ పాలనలో ఏ రంగం తీసుకున్న రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు కుదేలవుతుండటం బాధాకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మూర్ఖత్వపు ఆలోచనలతో రాష్ట్ర ప్రజలు అసహనంతో ఉన్నారని ఆమె మండిపడ్డారు . ప్రజల పట్ల నిరక్ష ్యం చూపిస్తే ,నిరసనలు తెలిపితే , ప్రజలను నిర్బంధించడం , కేసులు పెట్టడం, భయభ్రాంతులకు గురి చేయడం రేవంత్ రెడ్డి సర్కారుకు అలవాటుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష ్యం,నిరసనలు నిర్బంధాలతో



కొనసాగించడం విడ్డూరంగా ఉందన్నారు. గత పది సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమన రీతిగా వ్యవహరించి రాష్ట్ర పరిపాలనను భషుట్టు పట్టించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములలో రాత్రికి రాత్రే బుల్డోజర్లను దింపి, పచ్చని చెట్లను కూల్చడమే కాకుండా, అందులో ఉన్న వన్యప్రాణులను కూడా అడవి నుండి తరిమివేయడం అప్రాజస్వామిక మని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం పచ్చగా ఉండాలని సంకల్పంతో మాజీ సీఎం కేసీఆర్ హరితహారం పథకాన్ని ప్రవేశపెట్టి వేలకోట్ల రూపాయలు వెచ్చించి , తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చగా చేస్తే, ఆనాడు ప్రపంచ స్థాయి, పార్లమెంట్ సభ ముఖముగా తెలంగాణ రాష్ట్రాన్ని అభినందించారని ఆమె గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఏది ముట్టుకున్న బూడిద, నష్టం కల్పించడం తప్ప తెలంగాణ ప్రజలకు చేసింది ఏం లేదని పేర్కొన్నారు. కొంతకాలం మూసి ప్రక్షాళన, హైడ్రా, లగచర్ల పేర్లతో కాలయాపన చేస్తూ ప్రజలకు పాలన అందించడంలో పూర్తిగా విఫలమైందని వైఖరి స్పష్టం చేశారు. హెచ్ సి యు భూముల్లో పని ఆపాలని సుప్రీంకోర్టు స్టే విధిస్తే, విద్యార్థులు సంబరాలు చేసుకుంటుంటే అందులో గుంట నక్కలు ఉన్నాయి అని రేవంత్ రెడ్డి చెప్పడం ఆయన పరిపాలనకు పరాకాష్టగా నిలుస్తుందని అన్నారు . దేశంలో అధ్వాన పాలన కొనసాగుతున్న రాష్ట్రం ఏదైనా ఉన్నదంటే తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలన అని చెప్పారు. చరిత్ర ఈనుడిగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మిగిలిపోతారని స్పష్టం చేశారు. హెచ్ సి యు భూముల జోలికి వచ్చిన, భూములను అమ్మిన ఊరుకునే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఆమె స్పష్టం చేశారు. వివిధ సంఘాల ఆలోచనలను, మేధావుల ఆలోచనలను పరిగణలోకి తీసుకోకుండా మూర్ఖత్వంగా పాలనను కొనసాగించడం రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు. బీఆర్ఎస్ ను టార్గెట్ చేయడమే తప్ప , రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందిస్తామని సోయిలేని ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉండటం, ఈ రాష్ట్ర ప్రజల దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్, బీ ఆర్ఎస్ నాయకులు కొలుపుల హరినాథ్, ఆడెపు బాలస్వామి, బేతి రాములు,బింగి రవి, మాజీ సర్పంచ్ ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, పాషికంటి శ్రీనివాస్, రచ్చ రామ్ నరసయ్య, చిమ్మి శివమల్లు, ,బాసాని

## సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

రాజాపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



హెచ్ యు సి భూముల్లో చెట్ల నరికివేత పై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామమని, దుందుడుకు చర్యలకు పాల్పడుతున్న రేవంత్ సర్కార్ కు చెంపపెట్టు లాంటిదని రాజాపేట టిఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ గారు విమర్శించారు. శుక్రవారం రాజపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడటంలో ప్రభుత్వం వైపల్యం చెందినప్పుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభపరిణామని, రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగానికి చట్టానికి అతీతంగా పనిచేస్తుందని ఇప్పటికైనా తమ మొండి వైఖరిని వీడి అక్కడి జీవవైవిధ్యాన్ని కాపాడాలన్నారు. హెచ్ సి యు భూములను కాపాడుకోవడానికి ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు అధ్యాపకులకు పర్యావరణ పరిరక్షణ సంఘాలకు మద్దతు తెలిపిన రాజకీయ పక్షాలకు , తెలంగాణ సమాజానికి అభినందనలు తెలిపారు.

## 20 ఎకరాల్లో నేలరాలిన మామిడి : ఏఓ పద్మ

రాజపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

రాజపేట మండలంలో గురువారం సాయంత్రం కురిసిన ఈదురు గాలుల వర్షం వల్ల సుమారు 20 ఎకరాల్లోని మామిడి తోట మామిడికాయలు నేలరాలినట్లు వ్యవసాయ అధికారిని పద్మజ తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు నివేదికను ఉన్నతాధికారులకు అందజేసినట్లు వివరించారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని అమలు చేయాలి



తుర్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

జ్జాతీయ కుటుంబ ప్రయోజన పథకమును వెంటనే అమలు చేయాలని సభల ఒంటరి మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఆర్. పావని అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పిలుపు కార్యాలయము నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రభుత్వం ఒంటరి మహిళలు ఆదుకోవాలని నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దేశ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒంటరి మహిళలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 20 వేల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని అన్నారు . ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పిలుపు సంస్థ వ్యవస్థాపకులు జనార్ధన్, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, సిబ్బంది లక్షి ్మ, ఫాతిమా, స్వప్న, కృష్ణ, రైతు స్వరాజ్య వేదిక సిబ్బంది కొండల్ రెడ్డి, నాగార్జున, ఒంటరి మహిళలు పాల్గొన్నారు

## పేదల కళ్ళల్లో సన్నబియ్యంతో ఆనందం

ఆలేరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త



దొడ్డు బియ్యం తినలేక సన్న బియ్యం కొనలేక అవస్థలు పడుతున్న అనేక కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించి, పేద కుటుంబలో ఆనందాన్ని నింపిందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఉట్కూరి సురేష్ అన్నారు. శుక్రవారం మందనపల్లి రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. పేద మధ్యతరగతి వర్గాలకు ఆహార కొరత తిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిరా,గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి

తుర్కపల్లి ,ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ట్ట ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకానికి యువతీ, యువకులు ఈ నెల 14 లోపు ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో ఝాన్సీ లక్షీ ్మబాయి తెలిపారు. ఎస్సి,ఎస్టి ,బీసీ, ఈబిసి,ఈడబ్ల్యుఎస్ కులాలకు సంబంధించిన యువతి, యువకులు ఆన్ లైన్ లో ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 2014 తర్వాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం,రేషన్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు లేని వారు మాత్రమే కొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రం తీసుకొవాలని,వార్షిక ఆదాయం, 1,50,000రూపాయలు కలిగి ఉండాలని తెలిపారు. ధరఖాస్తుదారులు స్వీయ అనుభవం, పరిజ్ఞానం ఉన్న యూనిట్ నే ఎంపిక చేసుకోవాల న్నారు. కుటుంబం లో ఒకరికి మాత్రమే స్వయం ఉపాధిపథకం మంజూరి చేస్తారని తెలిపారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

తుర్కపల్లి ,ఏప్రిల్ 4 ప్రభాత వార్త



అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం లో అకాల వర్షంతో దెబ్బతిన్న పంట పొలాలను, మామిడి తోటలను పరిశీలించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయకపోవడం వల్లనే రైతులు నష్టపోయిన నష్టపరిహారం కోసం చూడవలసి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా రైతులను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పకీరు రాజేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు

# దేవాదుల కాలువ కొరకు రైతుల అభిప్రాయాలు తెలుసుకున్న ఆర్డీవో

*తిరుమలగిరి ఏప్రిల్ 4 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామ పరిధిలో ఉన్నటువంటి భూముల నుండి దేవాదుల కాలువ తీయడం కోసం శుక్రవారం నాడు తాసిల్దార్ కార్యాలయంలో రైతుల నుండి భూసేకరణ కోసం అభిప్రాయాలు సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవరావు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తొండ రైతుల నుండి కాల్వ వల్ల లాభాలు వారికి జరిగే నష్టాలు గురించి భూసేకరణ పై అభిప్రాయాలు సేకరించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి కొంతమంది రైతులు మాట్లాడుతూ కాలువ ఇవ్వడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు కానీ మార్కెట్ విలువల ప్రకారం మాకు ధర కట్టించాలని ఆర్డీవోను వారు కోరారు ఇందులోనే కొంతమంది రైతులు కాలువ ఇక్కడ నుండి తీయడానికి వీలులేదు ఉన్న కొద్దిపాటి భూమి కాలువ పోవడంతో ఉపాధి కూలిపోతున్నామని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డిఓ మాట్లాడుతూ మీరు ఇచ్చిన సందేశాన్ని జిల్లా కలెక్టర్కు అందజేస్తామని ఆయన చెప్పారు ఏది ఏమైనప్పటికీ కాల్వ మాత్రం తీయడానికి ప్రభుత్వం అనుమతులు ఉన్నాయని ఆయన తెలిపారు మీరు అనుకున్న ధరలను అభిప్రాయాలను జిల్లా కలెక్టర్కు నివేదికను అందిస్తామని ఆయన చెప్పారు ఇక్కడ నుండి కాలువ తీయడంతో 47 ఎకరాల 21 గుంట



భూమి పోతుందని ఆయన చెప్పారు ఇందులో దాదాపుగా 190 మంది రైతుల వరకు ఉంటారని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరిప్రసాద్ నాయక్ తాసిల్దార్ షేక్ జానీ మహమ్మద్ ఆర్ ఐ సర్వే రైతులు జంపాల నరసయ్య కామెడీ సుధీర్ రెడ్డి జంపాలభిక్షం లింగమల్లు ఉదయ్ సోమనసయ్య సోమిరెడ్డి సత్తయ్య వెంకన్న లింగయ్య తొండ రైతులు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త

# రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టరు వినతి

*తిరుమలగిరి ఏప్రిల్ 4 ప్రభాతవార్త.*




తిరుమలగిరి మార్కెట్ లోని పలు సమస్యలను వివరిస్తూ మార్కెట్ అభివృద్ధి కొరకై పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయి కి శుక్రవారం నాడు వినతి పత్రం సమర్పించిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ అనంతరం ఆమె మాట్లాడుతూ తిరుమలగిరి మార్కెట్లోని సమస్యలను వెంటనే పరిష్కరించి మార్కెట్ మరింత అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని ఆమెను కోరినట్లు వారు తెలిపారు

# ధాన్యం కేటాయింపుకు బ్యాంకు గ్యారంటీ ఉండాలి

**అదనపు కలెక్టర్ రాంబాబు**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సి ఎమ్ ఆర్ బకాయి పూర్తి చేసిన మిల్లర్లకే వా 2024 25 రబీ సీజన్ ధాన్యం కేటాయించటం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై అధికారులతో,మిల్లర్లతో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 202223 రబీ సీజన్, 202425 ఖరీఫ్ సీజన్ సి ఎమ్ ఆర్ బకాయిలను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.బ్యాంకు గ్యారంటీ ఉన్న మిల్లర్లకే మాత్రమే 2024 25 ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయించటం జరుగుతుందని, వేలం వేసిన



ధాన్యం బకాయిలు కూడా త్వరగా చెల్లించాలని తెలిపారు. మిల్లులకి వచ్చిన ధాన్యం ఎలాంటి పెండింగ్ లు పెట్టకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేశ్వర్, డి ఎం ప్రసాద్, ఎ ఎస్ ఓ శ్రీనివాస రెడ్డి, డి టి లు, మిల్లర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్ర కేంద్రంను ప్రారంభించిన తాసిల్దార్

*మద్దిరాల /ఏప్రిల్ 4: ప్రభాత వార్త:*



మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్ర కేంద్రమును శుక్రవారం నాడు తాసిల్దార్ అమీన్ సింగ్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో రేషన్ డీలర్లు చలివేంద్రకేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు వెంకటేశ్వరరావు,సంధ్య మల్లేష్, ఇందిరా, సత్యం, చారి, పద్మారావు, టి వెంకన్న, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి

*..నూతనకల్.. ఏప్రిల్ 04 ప్రభాత వార్త.*



.ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు హైదరాబాదులోని బంజారాహిల్స్ లోని బంజారా భవన్ లో శుక్రవారం నిర్వహించగా మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి దయాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్, చిత్తలూరి కార్తీక్ గౌడ్,గణేష్ నాయక్,నిషిత్,సైదులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ పట్టాను రద్దు చేయాలని ధర్నా

*గుండాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*



తపట్టా భూమిని అక్రమంగా పట్టాచేసుకున్నారని, దాన్ని రద్దుచేయాలని కోరుతూ మండలంలోని మరిపడిగ గ్రామానికిచెందిన ఇంద్రాల పోచక్కుటుంబ సభ్యులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట తాసిల్దార్ ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రాల పోమ్మకు మరిపడిగ గ్రామ రెవెన్యూ శివారులోని 322,321 సర్వే నెంబర్లలో ఉన్న ఎకరం మూడు గుంటలన్నర భూమిని దుడుక ఉప్పలయ్యకువిక్రయించారన్నారు. ఇంకా ఎకరం 18గుంటల భూమి ఉండగా.. ఉప్పలయ్య సోరుడు దుడుక శ్రీనివాస్ అక్రమంగా పట్టాచేసుకుని ఆక్రమించాడని వారు ఆరోపించారు. అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దు చేసి ఆ భూమిని తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు.

# డిఎస్పీ ని సన్మానించిన కల్లెం కృష్ణారెడ్డి

*..నూతనకల్.. ఏప్రిల్ 04 ప్రభాతవార్త.*

.నూతనంగా సూర్యాపేట జిల్లా డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పి పార్థసారధిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి వారి కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# లక్ష్మణ్ దశదినకర్మకు హాజరైన మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి.

*.నూతనకల్.. ఏప్రిల్ 04 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారింగుల యాకసాయిలు తనయుడు కారింగుల లక్ష్మణ్ ఇటీవల మృతి చెందగా శుక్రవారం వారి దశదినకర్మ కార్యక్రమానికి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. మృతుడు లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఉప్పుల పాపయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు బండపల్లి సాగర్,గాజుల వెంకటయ్య, నాయకులు సురిగి రామచంద్రు, మూడ్ మోహన్ నాయక్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నీట మునిగి ఎద్దు మృతి

*అడ్డగూడూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

నీటి మునిగి ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని కోటమర్తి గ్రామం లో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే అదే గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ ఆకుల మల్లయ్య తనకున్న రెండు ఎద్దులను మేతకు తాడుతో వదిలేశాడు. మేతమేస్తూ ఒక్క ఎద్దు సమీపంలో ఉన్న చెర వులోకి దాహం కొరకు దిగింది.



ఈ క్రమంలో తాడు ఎద్దు కళ్ళకు చిక్కడంతో చెరువు పూడిక మట్టిలో ఇరుక్కుని మృతి చెందింది. ఎద్దు విలువ రూ. 80వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## రానున్న కాలం ఎలక్ట్రికల్ వాహనాలదే

చౌటుప్పల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)

రానున్న కాలంలో పూర్తిగా ఎలక్ట్రికల్ వాహనాలదేనని కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. తంగడపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఒఖ్కీ ఈవి షోరూంను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడటం కన్నా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. చౌటుప్పల్‌లో ఎలక్ట్రికల్ మోటార్ వాహనాల షోరూంను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ బోయ రాకేష్, ఎస్.కె. ఖాదర్‌లతో పాటు బోయ దేవేందర్, బాబా షరీఫ్, వీరమల్ల వెంకటేశం, బడేటి సత్యనారాయణ, ఉష్కాగుల నాగరాజు, చలమంద రాజు, తూఊర్పింటి రవికుమార్, కడగంచి రాజేష్, ఎండి.ముషీర్, బోయ



లింగస్వామి, ఆరుట్ల లింగస్వామి, బైరు శేఖర్, ఆనగంటి వెంకటేశం, అంతటి జగదీష్, బోయ వెంకట్, శ్యామల నర్సింహా తదితరులున్నారు.




## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా చేపట్టాలి

### జెడ్పీ సిఇఓ శోభారాణి

చౌటుప్పల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలని జెడ్పీ సిఈఓ శోభారాణి అన్నారు. మండలంలోని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మసీదుగూడెంలో ఆమె శుక్రవారం



పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సందర్శించారు. ఇండ్ల నిర్మాణాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ లక్ష్యంను అధిగమించేలా పాటుపడాలన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లక్కారంలోని షాపు నెం. 40ని సందర్శించి పరిశీలించారు. సన్నబియ్యంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చౌటుప్పల్‌లోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాస్ అప్లికేషన్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సందీప్ కుమార్, కార్యాలయ సిబ్బంది, ఆజాం తదితరులున్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే

...తుంగతుర్తి ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)



గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా భరోసా కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను డి.ఎస్.పి పార్థసారధితో కలిసి సందర్శించారు. ఈ మేరకు నూతనంగా నిర్మితమవుతున్న పోలీస్ స్టేషన్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా ప్రతి సర్కిల్లో ప్రతి బుధవారం ఒక గ్రామాన్ని ఎంచుకొని ప్రజల సమస్యలను పరిష్కరించి సత్వర న్యాయం అందే విధంగా తమ పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. గ్రామంలో చెడు ప్రవర్తన కలిగి ఉన్న వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ లేదా బైండోవర్ ద్వారా వారిలో మార్పు వచ్చే విధంగా చూస్తామన్నారు అవసరమైతే వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే రౌడీ షీట్ తెరవడంతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. గ్రామంలో శాంతికి. విఘాతం కలిగించే వారితో పాటు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై తమ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెడుతుందని అన్నారు ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణా అక్రమంగా పిడిఎస్ బియ్యం రవాణా బెట్టింగు .డ్రగ్స్. సైబర్ నేరాల పై ప్రత్యేక దృష్టి సారించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు ప్రతి గ్రామ చరిత్ర పోలీసు రికార్డుల్లో నమోదు చేయబడి ఉంటుంది. అని అన్నారు. గ్రామంలోని వారందరూ సైబర్ నేరాలపై మోసాలపై అవగాహన కలిగి ఉండే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి వ్యక్తి చట్టానికి లోబడి నడుచుకోవాలి అని అన్నారు పౌరులు క్షణికావేశం, సంతోషం కోసం నేరాలకు పాల్పడి జీవితాలను జైలు పాలు చేసుకోవద్దని, అన్నారు ప్రజలు సైబర్ నేరాల పట్ల, యువత గంజాయి, డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గ్రామ చరిత్ర పోలీసు రికార్డుల్లో నమోదు చేయబడి ఉంటుందని, గ్రామంలో ఏమైనా చెడు సంఘటనలు పోలీస్ స్టేషన్లో నమోదైతే వారి జీవితాలు అంధకారంగా మారుతాయి అని అన్నారు పోలీసులు ప్రజల భద్రత, రక్షణ కోసం పనిచేస్తారని, పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్ననాటి నుంచే నాణ్యమైన విద్యను అందించాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)



చిన్ననాటి నుంచే ఉత్తమ క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అందించాలని మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు అన్నారు. ట్రినిటీ విద్యా సంస్థలో ఈ ఏడాది యుకెజి ముగించున్న 310 మంది చిన్నారులను ప్రమోట్ చేస్తూ 1వ తరగతిలోకి వెళ్తున్న సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు సాంస్కృతిక, వైజ్ఞానిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యా సంస్థల డైరెక్టర్, ప్రిన్సిపల్ డా॥ఉజ్జిని మంజుల, చైర్మన్ కెవిపి కృష్ణారావు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## దాయం విక్రమ్ రెడ్డి మృతి పేద ప్రజలకు తీవ్ర నష్టం

సామిల్ తుంగతుర్తి ఏప్రిల్ 4 ప్రభాతవార్త పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన జీవితాంతం కృషి చేసిన వ్యక్తి దాయం విక్రం రెడ్డి మృతి పేద ప్రజలకు తీవ్ర నష్టమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ దిగ్గజ నేత దాయ విక్రమ్ రెడ్డి(73) భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతిగా నిజాయితీగా ఎల్లప్పుడూ ప్రజల సమస్యల కోసం దాయం విక్రమ్ రెడ్డి కృషి చేసే వారిని అన్నారు సమస్య ఎక్కడ ఉంటే ఆయన అక్కడే ఉండేవాడని ఆయన ఒక ప్రశ్నించే గొంతుక అని అన్నారు. ఆయన మరణంతో వెంపటి గ్రామస్తులు ఒక గొప్ప మహా నాయకుడిని కోల్పోయారని అన్నారు. విక్రమ్ రెడ్డి వెంపటి సర్పంచ్ గా, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రజలకు ఎనలేని సేవలు అంద చేశారని అన్నారు మాధరబోయిన రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర సగర యువజన సంఘం ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామ పరిధిలోని ఆరెగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర సగర(ఉప్పర) యువజన సంఘం అధ్యక్షులు మార్క సురేష్ సగర-నవీన దంపతుల సహకారంతో ఎదటి తిరుమలేష్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సగర భగీరథ ట్రస్టు సభ్యులు రాసాల వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు ఎదటి కృష్ణయ్య, రాష్ట్ర యువజన సంఘం సభ్యులు కల్లెట్ల నాగరాజు, ముత్యాల నాగేష్, బొకారం రాజేష్, ఎదటి నందకుమార్, ప్రధానోపాధ్యాయులు కరుణ, జోష్న, మమత, కల్పన, ఉమశ్రీ, సంధ్యారాణి తదితరులున్నారు.

## సంస్థాన్‌నారాయణపురం నూతన తహశీల్దార్‌గా శ్రీనివాస్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)



సంస్థాన్‌నారాయణపురం మండల నూతన తహశీల్దార్‌గా శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లో సి-సెక్షన్ ఇంచార్జీగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డిని బదిలీపై నారాయణపురంకు బదిలీ చేయగా, ఆయన స్థానంలోకి సంస్థాన్‌నారాయణపురం తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కృష్ణను బదిలీ చేస్తూ కలెక్టర్ హన్మంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా నూతన తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం మండల ప్రజలు, రైతులకు అందుబాటులో ఉంటూ తన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా కృషి చేస్తానన్నారు.

## అన్నప్రాసన కార్యక్రమము

వేములపల్లి, ఏప్రిల్ 4(ప్రభాతవార్త):

రావులపెంట అంగన్వాడి సెంటర్లో మరియు సల్కునూరు 1 వేములపల్లి 2 అంగన్వాడి సెంటర్లో శ్రీమంతాలు ,అన్నప్రాసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ మేడం చంద్రకళ గారు మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన ఆహారము గురించి మరియు హెల్త్ చెకప్స్, ఆరోగ్యము, ఐరన్ టాబ్లెట్స్ ,తీసుకోవాలని ఆకుకూరలు ,పండ్లు, ఆరోగ్యలక్ష్మి భోజనం చేయాలని గర్భిణీలకు తెలియజేయడం జరిగింది. అన్నప్రాసన చేసినప్పటి నుంచి బిడ్డకు అదనపు ఆహారం రెండు సంవత్సరాలు వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ గారు, సూపర్వైజర్ రజని , అంగన్వాడీ టీచర్ శారద, జయశీల, జ్యోతి, ఆయాలు తల్లులు పాల్గొన్నారు. వేములపల్లి మండలంలో గల అంగన్వాడీ సెంటర్లలో శ్రీమంతాలు నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ టీచర్స్

# సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయం

*బొమ్మలరామారం ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం బొమ్మలరామారం మండల కేంద్రంలోని బేతాళ సంధ్య శ్రీనివాసులు నిర్వహిస్తున్న ప్రభుత్వ చౌక ధరల దుకాణం ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసే సన్న బియ్యాన్ని ఆయన ప్రారంభించారు. మేనిఫెస్టోలో అమలు చేసిన ఆరు పథకాలను ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటి అమలు చేయడానికి ప్రభుత్వం ముందు చూపుతో ఉన్నదని ఆయన అన్నారు. మేనిఫెస్టో ప్రకారం డీలర్లకు ఇచ్చే గౌరవేతనం 5000 రూపాయలు క్వింటాలుకు 300 రూపాయల కమిషన్ పెంపు పై సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి మరోసారి తీసుకువెళ్తా నని అన్నారు. డీలర్ లు చొరవ చూపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి. తాసిల్దార్ శ్రీనివాసరావు. భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్. మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్. మాజీ ఎంపిటిసి సభ్యులు మైలారం



ఈదమ్మ యాదయ్య. దేవస్థాన కమిటీ చైర్మన్ పండుగ రాజు. బొమ్మలరామారం రేషన్ షాప్ డీలర్ బేతాళ సంధ్యా శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి భగవంత రెడ్డి. మర్రి కృష్ణారెడ్డి. మల్లె బోయిన రఘు. అందే మహేష్ .షాదమ్ నగేష్. దాసరి నవీన్. మైలారం ఈశ్వర్. తుడుం నరేష్. దేవతల రాజు. జూపల్లి నరసింహ. భైరబోయిన చంద్రయ్య. బండి బొందయ్య. బండి సత్యనారాయణ గౌడ్. నరసమ్మ. రామిడి శ్రీనివాసరెడ్డి. దర్శన్. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు..

## పోలీస్ అమరవీరుల చిత్రపటాలకు నివాళులు

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*



ఉమ్మడి మోత్కూరు మండలంలోని జానకీపురం గ్రామంలో సిమి ఉగ్రవాదుల దాడి ఘటనలో మృతి చెందిన ఎస్సై డి సిద్దయ్య, కానిస్టేబుల్ నాగరాజు చిత్రపటాలకు పూలమాలలు వేసి శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణయ్య, ఏఎస్ఐ కేశవరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, యాకూబ్, కానిస్టేబుల్ రామ్ చందర్, శివాచారి, ప్రియాంక, ప్రేమలత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 04 ప్రభాత వార్త:*

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి సారిగా రేషన్ కార్డు లబ్దిదారులకు ఉచితంగా పేద కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేయడం చారిత్రాత్మక నిర్ణయంమాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టోలో లేని పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు. గత పదేళ్లుగా ఇవ్వనటువంటి కొత్త రేషన్ కార్డులు, పుట్టిన చిన్నపిల్లల పేర్లను నమోదు చేసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందన్నారు. గతంలో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి హయాంలో రేషన్ షాప్ లో ప్రతి ఒక్క నిత్యావసర వస్తువులు దొరికేవని, గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రేషన్ షాప్ లు అంటే కేవలం బియ్యంనికే పరిమితిగా మారాయన్నారు. గత ప్రభుత్వాలు పేదల అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులను రేషన్ ద్వారా పేద కుటుంబాలకు అందించాలనే ఉద్దేశంతో పూర్వ వైభవం పునరిధరించాలనే ఆలోచించినతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. అనంతరం స్థానిక వైబిఆర్ పంక్షన్ హాల్ లో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెర్ల, లింగరాజుపల్లి



గ్రామాల్లో సింగిల్విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు. సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని ఎవరూ ఆందోళన చెందకూడదాన్ని అలాగే దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి లావణ్య, ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీఓ పద్మావతి, సూపరిడెంట్ లోకేశ్వర్ రెడ్డి, ఆర్ఐ మల్లికార్జున్, వెంకన్న, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ నవ్య భాస్కర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేష్, నరసింహ చారి, ఎద్దు ఎంకన్న, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూరల్ల అనిల్, గుండె గాని ఐలయ్య, గట్టు ఇస్తారి, చిత్తర్ల అనిల్, గుండెగాని కిరణ్ గౌడ్, ఎలగందుల శీను తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*



పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం తెల్ల రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని జిల్లా అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వాలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వాలపై ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ వివరాలను పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో క్రిష్ణారెడ్డి, తహసీల్దార్ వి లావణ్య, గిర్దవర్ మల్లికార్జున్ రావు, డీలర్ శోభ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

రాష్ట్ర షెడ్యూలు కులాల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు నాగరి గారి ప్రీతం అధికార పర్యటనలో భాగంగా భువనగిరికి విచ్చేయడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో రహదారి బంగ్లాలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎమ్ ఆర్ ఓ, ఎంపీడీవో, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తదితర అధికార బృందంతో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని హనుమపురం గ్రామంలో గతంలో ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక సహకారంతో ఇచ్చిన భూముల సమస్యపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఆ స్థలంలో పర్యటించి వివిధ వర్గాల ప్రజల నుంచి వినతలు స్వీకరించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువకుల ఉపాధి కల్పనకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 6వేల కోట్ల నిధులతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించడం జరిగిందని, నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఈ బీసీ తదితర వర్గాల యువకులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అన్ని మండలాల లోని ఎంపీడీవో కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామని అన్నారు. గత ప్రభుత్వం అన్ని కులాల కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందని, రుణాలు మంజూరు చేసి లబ్ధిదారులకు అందించకుండా అరచేతిలో స్వర్గం చూపించిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జూన్ రెండవ తేదీనే 5 లక్షల మందికి రుణాలను నేరుగా అందజేయనుందని ఇది చరిత్రలో నిలిచిపోయే గట్టమని అన్నారు. రాజీవ్ వికాస్ పథకం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్ ,పోతంశెట్టి వెంకటేశ్వర్లు , యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్లు నాగారం శంకర్, పులిగిల్ల బాలయ్య, వీరపాక నరసింహ, పడిగల ప్రదీప్, కొండాపురం గణేష్, సన్నాయిల రఘు, బాల నరసింహ, గోపి, శ్రీనివాస్, పోకల యాదగిరి, ఎనగండ్ల సుధాకర్, బరే నరేష్, కనుకుంట్ల కొండలు, నోముల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం


*మోత్కూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త*



సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని, రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయడాన్ని నిలిప వేస్తూ సుప్రీంకోర్టు స్టే ఇవ్వ డాని ని, భారతీయ జనతా పార్టీ మోత ్కార్ మండల శాఖ స్వాగతిస్తుందని మండల బిజెపి అధ్యక్షుడు గూడ మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రైవేట్ కార్పొరేషన్లకు అప్పజెప్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయడం ప్రజా వ్యతిరేక విధానమని, వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేసి అక్రమ అరెస్టు చేసి, కేసులు పెట్టడం నిరంకుశ పాలకు నిదర్శనమని ఆయన దుయ్యపట్టారు. సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం బిజెపి పార్టీ స్వాగతిస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించి ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన కొండమడుగు రామాలయం





బీబీనగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

బీబీనగర్, కొండమడుగు, మఎ ాదేవపురం, వెంకిర్యాల తదితర గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా జరిగే సీతా రామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ఆయా గ్రామాల్లోని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటలను పూర్తి చేశారు. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నాడు సీతారాముల కల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల ంలోని కొండవ ఎడుగు గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఉత్సవాలను ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సంవత్సరం శ్రీ విశ్వవసు నామ సంవత్సర చైత్ర శుద్ధ సప్తమి శుక్రవారం మొదలుకొని చైత్ర శుద్ధ ఏకాదశి మంగళవారం వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గాండ్ల బాల్ రాజ్ తెలిపారు. శుక్రవారం దేవతామూర్తుల అలంకరణతో ఉత్సవాలు ప్రారంభమై 5 తేదీ శనివారం సుప్రభాత సేవ, స్వస్తి వాచనం, అంకురార్పణం, కలశ స్థాపన, అఖండ దీపారాధన, ధ్వజారోహణ, కార్యక్రమాలతోపాటు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు నిర్వహించనున్నారు. 6వ తేదీ ఆదివారం ఉదయం ఉత్సవ దేవతలకు పురుషసూక్త సహిత మంగళ స్నానం వస్త్రాలంకరణలు పూర్తి అయిన పిదప రామచంద్ర స్వామి ఎదుర్కొళ్ళు కార్యక్రమం పూర్తి చేసుకొని 11 గంటల 30 నిమిషాలకు అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు నేరెళ్లపల్లి ఆంజనేయ శర్మ, సురేష్ శర్మ లచే అత్యంత వైభవపేతంగా నిర్వహించనున్నారు. మహా నైవేద్యం, అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరుగును. సాయంత్రం కళ్యాణ సేవ రామాలయం నుండి ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులు మొక్కుబడి సేవలు తీయనున్నారు. ఏడవ తేదీ సోమవారం శ్రీ ఆంజనేయ స్వామి అభిషేకములు, రుద్రాభిషేకములు, నవగ్రహ పూజలు భక్తులచే నిర్వహించబడును. సాయంత్రం స్వామివారి మొక్కుబడి సేవలు నిర్వహించనున్నారు. ఎనిమిదవ తేదీ మంగళవారం తెల్లవారుజామున స్వామివారి విమాన రథోత్సవం కన్నుల పండువగా గ్రామంలోని పురవీధులలో ఊరేగించనున్నట్లు తెలిపారు. సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 7తేదీ సోమవారం రాత్రి ప్రముఖ జానపద గాయని రేలారే గంగా కళాబృందం చే సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ గాండ్ల బాల్ రాజ్ కోరారు.


# గుంతలు గుంతలుగా రోడ్లు

## తొర్రూర్ హైదరాబాద్ వాహనాల రద్దీతో ఇబ్బందులలో ఇంటి దారుల అవస్థలు.

తిరుమలగిరి ఏప్రిల్ 9 ప్రభాతవార్త:



ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేషనల్ .హైవే రోడ్డు విస్తరణ పనుల్లో నాసిరకంగా పనులు చేస్తున్నారు. అదే కాకుండా కొన్నిచోట్ల రేగడి బురద ఉన్న దేగడి బురద తీయకుండా దానిపైనే మొరం పోస్తూ రోడ్డు వేస్తున్నారు. వీటిని పరిరక్షి ంచడానికి అక్కడ నేషనల్ హైవే అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టు వారు ఇష్టానుసారంగా రోడ్లు పోస్తున్నారని ఇక్కడి గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేకాకుండా రోడ్డుకు ఇరువైపులా మోరీలు చేపడుతుండడంతో నాసిరకం సిమెంట్తో నాణ్యత లేకుండా మోరీలు నచ్చినట్లు చేస్తున్నారు. వేసిన మోరీలు కొన్నిచోట్ల కూలిపోయిన సంఘటన కూడా చోటు చేసుకున్నాయి. నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనుల కోసం 100 ఫీట్లు ఉండవలసి ఉండగా రోడ్డు మధ్యలో నుండి ఆటు 50 ఫీట్లు ఇటు 50 ఫీట్లు తీయవలసి ఉన్నప్పటికీ కొన్నిచోట్ల 50 ఫీట్ల కంటే తక్కువలోనే మోరీలు పోస్తున్నారని ఇదేమిటని ప్రశ్నిస్తే ఇది ఇలాగనే చేస్తామని కాంట్రాక్టర్ వాళ్లు చెప్పుతున్నారని ఇక్కడ ప్రజలు చెప్పుతున్నారు. అదేకాకుండా నెలలకొద్ది ఇండ్ల ముందు మోరీలు తీసి ఉండడంతో ఇండ్లకు పోవడానికి రావడానికి ఇబ్బందులు. కలుగుతున్నాయని ఇంటి యజమానులు చెప్పుతున్నారు. ఇంటి యజమానులు రోడ్డు విస్తరణ పనులపై మోరీలపై మట్టి పూడ్చాలంటే ఎవరికి చెప్పాలో ఏమి చేయాలో తోడక అయోమయస్థితిలో ఉన్నామని ప్రజలు చెప్పుతున్నారు. రోడ్డు పనులు ఇక్కడ ప్రారంభించి 9 నెలలు గడుస్తున్న రోడ్డు పనులు కాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు చెప్పుతున్నారు. అదేకాకుండా తీసిన మట్టిని మరలా పోస్తూ రోడ్డును గట్టి వరకు తీయకుండా వారి ఇష్టానుసారంగా పోస్తూ చౌడు బంక మట్టి పోయడం వల్ల రోడ్డు తొందరగా పాడయ్యే అవకాశం ఉందని ఇక్కడ ప్రజలు చెబుతున్నారు. ఇలాంటి మొరాలతో పనిచేయడం వల్ల వది సంవత్సరాలు ఉండవలసిన రోడ్డు. నాలుగు సంవత్సరాలకే పాడవుతుంది నాసిరకం కాకుండా మంచిగా పనులు చేయాలని ఇలాంటి మొరంతో రోడ్డుకు పోయడం వల్ల భవిష్యత్తులో ఈ రోడ్డు తొందరగా కొట్టుకపోయే పరిస్థితి ఎదురవుతుందని ప్రజలు చెప్పుతున్నారు. వలిగొండ నుండి తొర్రూర్ హైవే రోడ్డు విస్తరణ పనులలో ఎక్కడికక్కడ గుంతలు తీసి వదిలేయడంతో ఇష్టం వచ్చిన చోట గుంతలు తీయడంతో అదే కాకుండా రోడ్డుపై కంకర కుప్పలు పోయడంతో సమయ ానుకూలంగా కంకరను పేర్చికా పోవడంతో తిరుమలగిరి వద్ద ప్రమాదాలకు గురై ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారని ఇక్కడ గ్రామాల ప్రజలు చెప్పుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రోడ్డు రోడ్డు విస్తరణ పనులు కాంట్రాక్టర్లు వారి ఇష్టం వచ్చినట్లు పనులు చేయడంతో నాసిరకం పనులు కావడంతో త్వరలోనే పాడయ్యే అవకాశం ఉందని ఇక్కడ ప్రజలుచెప్పుతున్నారు. మోరీల పక్కన మరో రోడ్డు పోయవలసి ఉండగా ఇప్పటికే 9 నెలలు పూర్తిగా అయిపోయిన అక్కడ రోడ్డుకు కావలసిన గుంతలు తీసి అలాగే వదిలేశారు బాటసారిలకు పోవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదురైన కాంట్రాక్టర్ వాళ్ళు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోడ్డుకు అటువైపు ఇటువైపు వెళ్ళవలసి ఉండగా తీసిన గుంతలను తీసినట్లే వదిలేస్తున్నారు ఇదేమిటని ప్రశ్నిస్తే ఇలాగనే ఉంటారని ఇష్టానుసారంగా సమాధానం చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎప్పటికప్పుడు. పర్యవేక్షణ చేస్తూ నాసిరకం పనులు కాకుండా. నాణ్యమైన పనులు చేయించాలని నేషనల్ హైవే: అథారిటీస్ అధికారులను ఈ గ్రామాల ప్రజలు కాంట్రాక్టర్కు ఎక్కువగా లాభం వస్తుందని అదేకాకుండా చాలా చోట్ల రీసైక్లింగ్ తోనే రోడ్డును ఏర్పాటు. చేస్తున్నారు. తిరుమలగిరి క్రాస్ రోడ్డు సమీపాన కొన్నిచోట్ల మోరీలకు గుంతలు తీసి వదిలేయడంతో ఇంటి యజమానులు ఇబ్బందులు పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని కాంట్రాక్టర్లు ఎప్పుడు వస్తారు ఎప్పుడు పోతారో తెలియక అయోమయస్థితిలో ఉన్నారన్నారు. కొన్నిచోట్ల మోరీల వద్ద స్లై ఓవర్లో సరైన నాణ్యత లేకపోవడంతో త్వరలోనే కుంగిపోయే అవకాశం ఉన్న వాటిని పర్యవేక్షణ చేసే అధికారులు లేకపోవడం వల్ల కాంట్రాక్టర్ వారు ఇష్టానుసారంగా చేస్తున్నారని ఇప్పటి కైనా నేషనల్ హైవే అథారిటీ అధికారులను పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని ఇక్కడ గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇదే కాకుండా ఓ పక్క రోడ్డుకు ఇరువైపులా పనులు జరుగుతున్న పాత హిందూ సమానం వారు రోడ్డుకు అడ్డంగా లారీల పెట్టి లోడింగ్ చేస్తున్నారు ఇలాంటి ప్రాంతంలో యాక్సిడెంట్లు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి మున్సిపాలిటీ వారు ఇలాంటివారి పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. రోడ్డు విస్తరణపై నేషనల్ హైవే ఎస్ఈ వివరణ కోరగా ఫోన్ వారితో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని సమాధానం ఇచ్చారు.



## 39 మంది విద్యార్థులకు మై హోం రూ.2 లక్షల 34 వేలు నగదు బహుమతులు

మేళ్లచెరువు ఏప్రిల్ 4 ప్రభాతవార్త






స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో శు క్రవారం మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, కోదాడ మండలాలకు చెందిన 11 జిల్లా పరిషత్ ఉన్నత పా ం ాశాలల, మూడు కస్తూరిబా ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి పూర్తి చేసిన 39 మంది మెరిట్ విద్యార్థులకు మహా సిమెంట్ వారు చైర్మన్, డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు స్కాలర్షిప్ అవార్డులు, మెరిట్ సర్టిఫికెట్లు, రూ.2 లక్షల 34వేలు నగదు బహుమతులను 39మంది విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పా ఠశాలల్లో 10వ తరగతి వరకు చదువుకునేందుకు ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా అవార్డులు, మెరిట్ సర్టిఫికెట్లు, నగదు బహుమతులను 10 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం అందజేస్తున్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి తదుపరి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేసి విద్యార్థులను అభినం దించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ప్లాంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరావు, శ్రీరామ్, శ్రీనివాసరావు, మండల విద్యాధికారులు, ప్రధానో పాధ్యాయు లు, ఉపా అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో అలసత్వాన్ని సహించను

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



చండూరు,4ఏప్రిల్,ప్రభాతవార్త: చండూరు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులపై ఆర్‌అండ్‌బి అధికారులు, మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకులతో శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.చండూరు పట్టణంలో నిలిచి పోయిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు పనులకు గల కారణాలను పరిష్కరించి వెంటనే పూర్తి చేయాలని,సెంట్రల్ లైన్ ఫిక్స్ చేసి మార్కింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు మీదకు వచ్చిన ఇల్లీగల్ బాల్కనీ నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.రోడ్డు వెడల్పు పనులు 1600 మీటర్ల వరకు పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు రోడ్డు వెడల్పు,అభివృద్ధి పనులలో ప్రైవేట్ ఆస్తులు కోల్పోతున్నవారి వివరాలకు సంబందించి సమగ్ర రిపోర్టు అందజేయాలన్నారు.పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పనులు చేయాలని అన్నారు.రోడ్డు వెడల్పులో ఆస్తులు కోల్పోయేవారికి వీలైనంత వరకు ఎవరికి నష్టం కాకుండా చేస్తామని అన్నారు. ఇవే కాకుండా భవిష్యత్తులో 6 కిలోమీటర్లు ఉన్న చండూరు మున్సిపాలిటీ పరిధివరకు రోడ్డును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.60ఫీట్ల వెడల్పుతో అంతర్గత రహదారులను ఏర్పాటు చేయాలని,రాబోయే 25 సంవత్సరాలకు డ్రైనేజీ ,మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో చండూరు మున్సిపాల్ కమీషనర్ మున్వర్ అలీ,ఎస్ఈ వెంకటేశ్వర్లు,ఈఈ సత్యనారాయణ,చండూరు నాయకులు డా.కోడి శ్రీనివాసులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్,ఐతరాజు మల్లేష్,మాజీ సర్పంచ్ అబ్బురబోయిన లింగయ్యయాదవ్, కారింగు రామ్మూర్తి,పన్నాల లింగయ్యయాదవ్, గజ్జల కృష్ణారెడ్డి,ఇరిగి వెంటేశం,తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం: ఎమ్మెల్యే కోమటిరెడ్డి

నాంపల్లి,4ఏప్రిల్,ప్రభాతవార్త: సన్నబియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకమని,దేశ చరిత్రలోనే నిలిచిపోయే గొప్ప విషయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాంపల్లి లో లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు.అనంతరం సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ది దారులకు అందజేశారు. అంతకుముందుగా మార్కెట్ యార్డులో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తమ పొలాలవద్దనే ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు.దళారులను నమ్మకుండా కేంద్రం వద్దకు తీసుకురావాలని సూచించారు. అధికారులు ధాన్యం కేంద్రంలో నిర్లక్ష్యం వహించవద్దని, అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహజ్యోతికింద ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు



ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగిందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ,తహసీల్దార్ దేవ్‌సింగ్,ఎంపిడివో రామకృష్ణ శర్మ,పిఏసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సి రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి,మాజీ జెడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి,పూల వెంకటయ్యయండి గఫార్,రఘుపతిరెడ్డి, విష్ణుమూర్తి, వెంకటేశ్వర్లు,రాజు,జగన్‌మోహన్‌రెడ్డి,రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.

**అక్రమాలకు పాల్పడితే చర్యలు:** నకిలీ మద్యం



తయారు చేసే వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హెచ్చరించారు.పార్టీలకు సంబంధం లేకుండా ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు.సంబందితశాఖ అధికారుల ద్వారా సమాచారం సేకరిస్తున్నట్లు, తప్పులు చేస్తే ప్రతి ఒక్కరికీ శిక్ష ఉంటుందని అన్నారు.గ్రామాలలో బెల్టు దుకాణాలు నడపకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.బెల్టు దుకాణాలు లేని గ్రామాలగా తీర్చిదిద్ది ఎంతోమంది ప్రాణాలను, మహిళలను రక్షించడమే తమ లక్ష్యమని ,దీనికి అందరూ సహరించాలని ఎమ్మెల్యే కోరారు.

# త్రాగు నీరు మహాప్రభో

# .సన్నబియ్యం పంపిణీలో నీటి కష్టాలు



చింతపల్లి,4ఏప్రిల్,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీరు సమస్య పరిష్కారం కొరకు ప్రత్యేక చర్యలు చేపడుతుంది.ఇందులో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులతో సమిష్టి సమా వేశాలు నిర్వహించి,గ్రామాలలో త్రాగునీటి చర్యలు చేపట్టాలని అధికారులకు ఒక పక్క సూచిస్తుండగా, మండల కేంద్రంలో మాత్రం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో త్రాగునీరు లేక ప్రజలు గగ్గోలు పెట్టారు.వివరాల ప్రకారం చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంతోపాటు షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మి చెక్కులను అందించే కార్యక్రమంలో త్రాగునీరు ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో మండు వేసవిలో ప్రజలకు త్రాగునీటి తిప్పలు తప్పలేదు.రేషన్ షాప్ నెంబర్ 31వద్ద అధికారులు పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్య క్రమానికి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై నేరుగా లబిదారులకు సన్నబియ్యం,78మంది లబ్దిదారులకు షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.కార్యక్రమం సుమారు 4గంటలపాటు కొనసాగింది. కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు, లబ్దిదారులకు అధికారులు మంచినీటిని కూడా ఏర్పాటు చేయకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అసలే వేసవికాలం, సుమారు 200మంది కార్యక్రమానికి హాజరుకాగా ,త్రాగడానికి మంచినీరు కూడా ఏర్పాటు చేయక పోవడంతో త్రాగునీటికి ప్రజలు ఇబ్బందిపడి ఎండిన గొంతులతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెనుతిరిగారు.

# పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ

**హాలియా,ప్రభాతవార్త, ఏప్రిల్ 4:** అనుముల మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకుని వెళ్తున్న విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు కృతజ్ఞతగా రెండు కంప్యూటర్లను శుక్రవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ తమ ఊరి బడిని అభివృద్ధి పరుచుకోవాలన్న ఆలోచన చిన్న వయసులోనే పిల్లలకు కలగడం అభినందనీయం అన్నారు. సుమారు 40 వేల విలువ చేసే కంప్యూ టర్లను అందించిన విద్యార్థులను అభినందించారు. సీనియర్ ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల ఆస్తుల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. డి పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, ఉమాదేవి, ఎండి మోహియుద్దిన్, సుజాత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరణ

మునుగోడు,4ఏప్రిల్,ప్రభాతవార్త:



నల్లగొండ క్యాంపు కార్యాలయంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుక్రవారం తెలంగాణ గ్రాడ్యుయేట్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయానికి సంబందించిన తగిన సలహాలు,సూచనలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలకూరి యాదగిరి గౌడ్, జిల్లా అధ్యక్షులు అభిలాష్‌రెడ్డి,సెక్రటరీ నవీన్,కోశాధికారి కీర్తన, ముజహిద్,అబ్దుల్ సత్తార్,విష్ణువర్ధన్‌రెడ్డి,మానిశా,పిఏ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను విజయవంతం చేయండి

చింతపల్లి,4ఏప్రిల్,ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మెగా జాబ్‌మేళాను చింతపల్లి మండల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింతపల్లి ఎస్ఐ యాదయ్య ఒక ప్రటన విడుదల చేసి మాట్లాడుతూ మండల కేంద్రంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఉదయం 6 గంటలకు చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చినయెడల వారిని ప్రత్యేకమైన బస్సులో చింతపల్లి పోలీస్‌స్టేషన్‌వారు నల్లగొండకు తీసువెళ్లతారని అన్నారు.ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనదలిచినవారు గ్రామ పోలీస్ అధికారి అందజేసిన అప్లికేషన్ ఫారంను నింపి దానితోపాటు ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్స్‌కు సంబందించిన ఒరిజినల్ పత్రాలు లేదా జీరాక్స్‌కాపీలను తీసుకొని చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని తెలిపారు.అదేవిదంగా ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలుగకుండా ఎన్జీ కాలేజీలో వాహనాలను పార్కింగ్ చేసి పరేడ్ గ్రౌండ్‌కు హాజరుకావాలని తెలిపారు.

# హిల్ కాలనీలోని సంఘమిత్ర

# 2 పునః ప్రారంభించాలి..

### మాజీ కౌన్సిలర్ మంగత నాయక్



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 4** నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఒకటో వార్డులో గతంలో నెలకొల్పబడిన సంఘమిత్రను పునః ప్రారంభించాలని ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ రమావత్ మంగత నాయక్ సన్న బియ్యం పంపిణీ కార్యమానికి ప్రారంభించడానికి వచ్చిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ని కోరారు. అనంతరం మాట్లాడుతూ.. ఒకటో వార్డు నుండి సంఘమిత్ర కు కిలోమీటర్ దూరం కావడంతో మహిళలు వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో ఉన్న సంఘమిత్ర పాత భవనాన్ని పునః ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.

# ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్04,ప్రభాతవార్త: ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద నిర్మించిన పశువుల కొట్టానికి బిల్లు చెల్లించాలని హుజూర్ నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పోతబత్తిని కాంతారావు అధికారులను కోరారు.శుక్రవారం హుజూర్ నగర్ ఎంపిపి కార్యాలయం వద్ద విలేకరుకు తెలిపిన వివరాల ప్రకారం...2022లో ఎన్‌ఆర్‌జిఎస్ పథకంకింద పశువులకొట్టం మంజూరు అయిందని... అధికారుల కొలతల ప్రకారం షెడ్డు నిర్మించానని తెలిపారు.షెడ్డునిర్మాణం తరువాత రావాల్సిన సబ్సిడీ బిల్లు చెల్లించకుండా రెండేళ్లుగా ఆఫీసు చుట్టూ తిప్పుతూ కాలయాపన చేశారని ఆరోపించారు.కొద్ది నెలలక్రితం అదికారులను అడిగితే ఏప్రిల్ నెలలో ఇస్తామని చెప్పారని ఆఫీసుకు వచ్చి ఎపివో ను అడిగితే బిల్లు చెల్లించటానికి వీలుపడదని చెపుతున్నారని వాపోయాడు.ఉన్నతాధికారులు విచారించి బిల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయంపై ఎంపీడీవో లావణ్య ఏపీఓ శైలజాను వివరణ కోరగా షెడ్డు నిర్మించు కొనేటప్పుడు ఉన్న సాఫ్ట్వేర్ బిల్లు చెల్లించే సమయం కి మారిపోయిందని అందుకే బిల్లు చెల్లించడం వీలపడదని తెలిపారు .